VISAL AANDHRA Phone 5301 ఈ దయం ★★ Regd No. H. 201

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం నుంచి 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

విశాలాంధ్ర

703099

సంపుటి 19 సంచిక 253] విజయవాడ 5—12—1969 శుక్రవారం [6 పేజీలు 12 పై.



దౌర్జన్యకాండకు వ్యతిరేకంగా శాంతియుత ప్రతిఘటన

నిరశనదీక్షవిరమిస్తూ రాష్ట్రప్రజలకు బెంగాల్ ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ విజ్ఞప్తి

'కమ్యూనిస్టులతో అయినా పొత్తుకు సిద్ధమే'

శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టీకరణ

తిరుచ్చి డిసెంబర్ 4

కాంగ్రెస్‌పార్టీ యితరపార్టీలతో పొత్తు పెట్టుకునే పరిస్థితి ఏర్పడితే, స్వతంత్ర పార్టీ, జనసంఘంలాంటి అభివృద్ధి నిరోధక పార్టీలతోగాక ప్రగతిశీలశక్తులతోనే పొత్తు కుదుర్చుకుంటామని కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న యిక్కడ ప్రకటించారు.

మదురై నుండి యిక్కడకు వచ్చిన తరువాత పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ఈ అభివృద్ధి నిరోధక పార్టీలకు బదులుగా భారతకమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీలతో కలవడానికి వ్యక్తిగతంగా తాను యిష్టపడతానని ఆయన చెప్పారు.

ప్రగతిశీల శక్తుల గురించి శ్రీసుబ్రహ్మణ్యం ప్రస్తావించినప్పుడు ఒక విలేకరి డి. యం. కె.ను ప్రస్తావించగా డి యం.కె. యీ ప్రగతిశీల పార్టీలతో చేరిందని అన్నారు.

10 అంశాల కార్యక్రమం

తిరుచ్చి స్టేడియం సమావేశం తరువాత మీడియా కేంద్ర మంత్రివర్గంలో చేరబోతున్నారని వదంతులు వస్తున్నాయి, దానికి మీరేమంటారు? అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ ఏదోఒక పదవిలో వుండి ప్రజలకు సేవచెయ్యగలమని తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

"అయితే నేను పార్లమెంటు సభ్యుణ్ణి కాదు. పార్లమెంటు సభ్యుణ్ణి అయిన తరువాతనే అదేమైనా ఆలోచించగలను." అని చెప్పారు.

తొయాంబు స్టేడియం సమావేశం ముందు నిర్మాణాత్మకమైన, ఆర్థిక విధానాన్ని, కార్యక్రమాన్ని ఉండగలమని అన్నారు.

10 అంశాల కార్యక్రమంలోని యితర అంశాలను వెంటనే అమలు పరచాలని తొయాంబు స్టేడియం సమావేశం పత్తిచేస్తుందా? అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన యిలా అన్నారు:

"10 అంశాల కార్యక్రమం, దానికదే ఒక లక్ష్యంకాదు. ఒక మార్గం మాత్రమే. ఈ కార్యక్రమాలను విడిచిపెట్టి మాట్లాడడం వలన ఉపయోగంలేదు. 10 అంశాల కార్యక్రమం మనం వదయిలిడవలసిన దిశను తెలుపుతుంది"

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగం

పాత, కొత్త కాంగ్రెసులమధ్య సమన్వయ సమన్వయేలేదు. ఈ దిశద్వారా రాజీయ విభజన ప్రారంభం అయింది.

సిండికేట్ నాయకులు ప్రస్తుత పరిస్థితులకు పూర్తిగా విస్మయం [illegible] సమావేశం. దేశంలోని దారిద్ర్య నిర్మూలనకు మూడవ శకాన్ని ప్రారంభించుతుంది" అని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

తిరుచ్చి టౌన్‌హాలు స్క్వేర్‌లో నిన్న రాత్రి జరిగిన బహిరంగసభలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూండగా కొందరు చెప్పులు, బురద వల్లాడు.

అయినా ఆయన లెక్కచేయక ప్రసంగించారు.

అంతకుముందు హాలులోనికి రావడానికి కొందరు ప్రయత్నించగా వారిమీద పోలీసులు

(మిగతా 6 వ పేజీలో)

రెండోఘట్టం నిరాహారదీక్షలు ప్రారంభం

కలకత్తా, డిసెంబరు 4

బెంగాల్లో పెరుగుతున్న హింసా చర్యలపట్ల ప్రజలు ప్రేక్షకుల్లాగా వ్యవహరించవద్దని, ఆటవిక చర్యలకు, దౌర్జన్య కాండకు పాల్పడే వారిని శాంతియుతంగా ప్రతిఘటించాలని రాష్ట్ర ప్రజలకు బెంగాల్ ముఖ్య మంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేడు విజ్ఞప్తి చేశారు.

మూడు రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను విరమిస్తూ శ్రీఅజయ్‌ముఖర్జీ ఈవిజ్ఞప్తి చేశారు.

మొదటి దశం నిరాహారదీక్ష విరమించగానే రాష్ట్రవ్యాప్తంగా 113 కేంద్రాల్లో తిరిగి రెండవఘట్టం నిరాహారదీక్షలు ప్రారంభమయినాయి.

కాంపౌండ్ వాలంటీరు యిచ్చిన నిమ్మరసాన్ని త్రాగి శ్రీముఖర్జీ, ఆయనతోపాటు నిరాహారదీక్ష చేసిన 30 మంది ఉదయం 8 గంటలకు దీక్షను విరమించుకున్నారు.

కరన్ పార్కువద్ద చేపట్టిన పెద్ద ప్రజా సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని 103 కేంద్రాలలో నిరాహారదీక్ష ప్రారంభించిన 1500 మంది యీరోజు తమ దీక్షను విరమించుకున్నారని, అయితే యిదేరోజు 1500 మంది తిరిగి దీక్ష ప్రారంభిస్తారని తెలియచేశారు. హింసాయుత చర్యలకు అవకాశం వున్నంతవరకు జిల్లా వారీ నిరాహార దీక్షలుకొనసాగుతాయని శ్రీముఖర్జీ అన్నారు.

ప్రజలకు భద్రత కలిగించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని గుండెలోతలని శ్రీముఖర్జీ అన్నారు. దీని సంబంధించి కొన్ని వ్యాపారాలు ప్రతినిధులకు ప్రజలు ఓటుచేయటమేగాకుండా ప్రతినిధులు సరిగా పనిచేస్తుందీ లేదీ గమనించాలని అన్నారు.

గాంధీజీ శతజయంతి సందర్భంగానే పశ్చిమ బెంగాల్‌లో హింసాయుత ఘటనలు జరగటం విచారకరమని అన్నారు. మార్క్సిస్టు పార్టీ వారంటీల్లో విషయం ప్రస్తావిస్తూ, ఆ పార్టీ వారంటీల్లో శస్త్రాగారాలు, దరించి లాఠీలతో తిరుగుతున్నారు. వారు పోలీసులనే కాక, జిల్లామేజిస్ట్రేట్లనుకూడా ఆదేశిస్తున్నారు. వారు ఎందుకు ఆయుధాలు దరించారు. శాంతిని కాపాడటం వారి బాధ్యతా? అలా అయితే పోలీసులు, మేజిస్ట్రేట్లు ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు.

కొద్దిరోజులలో బాధ్యతా రాష్ట్రంలో పర్యటిస్తానని శ్రీ ముఖర్జీ తెలియచేశారు. ఆయన ఇక్కడ ఏకేసు మూడగలుగుతారు? పశ్చిమబెంగాల్‌లో గాంధీజీ విగ్రహాలు ధ్వంసమైనట్లు ఆయన గమనిస్తారు అని శ్రీ ముఖర్జీ ఆవేదనతో పేర్కొన్నారు.

పేదరైతు భూమిని బలవంతంగా ఆక్రమించుకోవటం కన్న నీచమైన విషయం ఏమీలేదని అన్నారు. హింసాయుత చర్యలకు పాల్పడుతున్న తమ పార్టీ కార్యకర్తలను శిక్షించేందుకు బహిరంగ సంఘటనలలో ఒకపార్టీ పట్టి ప్రయత్నాలు చేయలేదని అన్నారు.

మంత్రులు కలసికట్టుగా పనిచేయకపోతే ఏ ప్రజాతంత్ర ప్రభుత్వం పనిచేయలేదు అని పేర్కొన్నారు. నిరాహార దీక్షలు మంచి పరిణామాలు యివ్వగలవనే ఆశాభావాన్ని శ్రీ ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

బంగ్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్ ధారామాట్లాడుతూ బంగ్లా కాంగ్రెసు మూడు రోజుల క్రితం సత్యాగ్రహం ప్రారంభించినప్పుడు మార్క్సిస్టుపార్టీ అసహనం చేసిందని అన్నారు. అయితే ప్రజాతంత్రమార్క్సిస్టు పార్టీ అవిధానాన్ని అంగీకరించటం లేదని మూడు రోజుల సత్యాగ్రహం నిరూపిస్తున్నదని ఆయన పేర్కొన్నారు

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న నిరాహారదీక్ష కేంద్రాలకు లక్షలాది మంది ప్రజలు వచ్చి చూసిపోయారు. ప్రజలను ఆకర్షించేందుకు బంగ్లా కాంగ్రెస్ ఎటువంటి డ్రామాలను, మ్యూజిక్‌లను నిర్వహించలేదు ముఖ్యమంత్రిచూచేందుకు దాదాపు 5 లక్షల మంది వచ్చారు. బంగ్లా కాంగ్రెసుపట్లసానుభూతితో ప్రజలు వచ్చారని ఆయన నొక్కి చెప్పారు.

రు. 1 లక్ష విలువ చేసే ఆహారధాన్యాల దొంగ నిల్వలు స్వాధీనం

హైదరాబాద్, డిసెంబరు 4

నల్గొండజిల్లా సూర్యాపేటలో ఒక మిల్లర్ అక్రమంగా పెట్టుకున్న వేయి క్వింటాల్స్ ఆహారధాన్యాలను అత్యవసర సరకుల చట్టం క్రింద ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది

సివిల్ సప్లయిస్ శాఖ విభాగం అధికారులు ఈ నిల్వలను పట్టుకున్నారు. వాటి విలువ లక్ష రూపాయలు వుంటుందని నిమోగాల సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథరావు తెలిపారు. నిమోగాల ఏర్పడిన తర్వాత యింత పెద్ద నిల్వను ఒకేచోట పట్టుకోవటం ఇదే ప్రథమం.

అనంతపురం జిల్లా నుండి పైరూపకు దొంగతనంగా చేరవేస్తున్న రు. 11 వేల విలువచేసే 69 క్వింటాల్ బియ్యాన్ని కూడా పట్టుకున్నారు

పోలీసు కాల్పుల్లో యిద్దరి మృతి

కలకత్తా, డిసెంబరు 4

మధ్య కలకత్తాలో నేడు వ్యాపారులు, పోర్టర్ల మధ్య తర్కణను నివారించేందుకు పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు.

ప్రధానితో చర్చలకు కొన్ని ప్రతి పక్షాల విముఖత

డిప్యూటీ స్పీకర్ ఎన్నికపై

న్యూఢిల్లీ, డిసెంబరు 4

లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ ఎన్నికకి అందరికీ ఆమోదమైన వ్యక్తిని ఎన్నుకునే విషయం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరు కాలేదని, డి. యం. కె., కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీ మినహా మిగతా ప్రతిపక్షాలు తెలిపాయి.

తమ నిర్ణయాన్ని తెలియజేస్తూ ప్రధానికి నేటి మధ్యాహ్నం వీరు సంయుక్తంగా ఒక లేఖను రాశారు.

కొన్ని పక్షాలతో సంప్రదించి డిప్యూటీ స్పీకర్‌గా శ్రీ స్వైల్‌ను నిర్ణయించినట్లు తెలిసిందనీ అందువల్ల సమావేశానికి హాజరవటంవల్ల ప్రయోజనమేమీ వుండబోదని వారు తెలిపారు.

తమిళనాడు కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకులు శ్రీరామస్వామిగౌండర్, శ్రీరాజారి (ఎస్.ఎస్.పి.) శ్రీ అన్నాదురావు జోషి (జనసంఘ్) శ్రీఎస్ ఎస్. దివ్యేది (పి. ఎస్.పి) శ్రీ ఎ.వి.కృష్ణ (పి. కె. డి) శ్రీ జె. ఎం. ఇమామ్ (స్వతంత్రపార్టీ) సంతకాలు చేశారు.

సమావేశంలో పాల్గొనేది లేదని తమపార్టీ నిర్ణయంగా శ్రీ ఎం. ఆర్. మసానీ (స్వతంత్రపార్టీ) ప్రధానికి వేరే ఒక లేఖ రాశారు.

ప్రధానితో గైక్వాడ్ తెగతెంపులు

అహమ్మదాబాద్, డిసెంబరు 4

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి తన మద్దతును ఉపసంహరించుకున్నట్లు గుజరాత్ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ గైక్వాడ్ నేడు హఠాత్తుగా ఒక ప్రకటన చేశారు.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీతోనూ రాష్ట్ర ప్రభుత్వంతోనూ సంతృప్తి కరంగా సహకరించడానికి నిశ్చయించు కున్నానని ఆయన అన్నారు.

తాత్కాలిక కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యం ఏర్పాటుచేసే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశానికి తాను హాజరుకాలేనని శ్రీ గైక్వాడ్ పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

అందే దీనిపట్ల మీరు ప్రధానికి మీ మద్దతును ఉపసంహరించు కుంటున్నట్లేనా అని ప్రశ్నించగా అవునని సమాధానమిచ్చారు.

హితులు, సహచరులు, శ్రేయోభిలాషుల సూచనలను దృష్టిలో వుంచుకొని తాను ఈ తుది నిర్ణయం తీసుకున్నానని శ్రీ గైక్వాడ్ తెలియజేశారు.

గుజరాత్ ప్రమోజనాలను దృష్టిలో వుంచుకొని తాను ఈ నిర్ణయం తీసుకున్నారు.

తన రాజీనామా దారితీసిన కారణాలను బహిరంగపరచడం ఏదు వేళ్ళ ప్రకటనను శ్రీ గైక్వాడ్ విడుదల చేశారు.

రాష్ట్ర మంత్రి వర్గానికి కూడా రాజీనామా చేస్తానని ప్రకటించానని అదృష్టవశాత్తూ, దురదృష్టవశాత్తూ ముఖ్య మంత్రి తన రాజీనామాను అంగీకరించ లేదని వెల్లడించారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులు హెచ్చు మంది సిండికేటు కాంగ్రెసును బలపరుస్తున్న దృష్ట్యా నిజమైన ప్రజాస్వామిక వాదిగా తన వైఖరిని మార్చుకున్నానని అన్నారు.

అహ్మదాబాద్ కాంగ్రెసు మహాసభ ఆహ్వాన సంఘంలో యిప్పుడు తాను చేరు తానని చెప్పారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 4

ఢిల్లీ పాలనపరమైన పథకాన్ని తప్పకుండా కార్యాచరణగా మార్చాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది నేడు లోక్‌సభలో ఆహారశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ.పి. షిండే ప్రకటించారు.

అల్లాబాద్ యూనివర్శిటీ కార్యాలయం దగ్ధం

అల్లాబాద్, డిసెంబర్ 4

అల్లాబాద్ యూనివర్శిటీ విద్యార్థులు నేడు హాస్టల్, కార్యాలయంపైన ప్రాచీన చరిత్ర విభాగం కార్యాలయంపైన దాడిచేసి తరువాత నిప్పుపెట్టారు.

ఒక మహిళా విద్యార్థిని బలవంతం చేయడానికి ప్రయత్నించిన హిస్టరీ డిపార్టుమెంట్ హెడ్ కాయస్థ్‌వరను తమకు అప్పగించకుండా దాచిపెట్టినందుకు విద్యార్థులు ఆగ్రహించి ప్రొఫెసర్ కార్యాలయానికి చెందిన హిస్టరీ డిపార్టుమెంటును తగులబెట్టారు.

ఒక వెయ్యిమంది విద్యార్థులు తరగతులకు గైర్‌హాజరయి ఆ డ్రైవర్‌ను డిస్‌మిస్ చేసి తమకు అప్పచెప్పాలని డిమాండ్ చేస్తూ యూనివర్శిటీ ఆవరణలో ప్రదర్శన జరిపారు.

అధికారులు వీరిమాటను పెడచెవిని పెట్టడంలో విద్యార్థులు రెచ్చిపోయారు. బాలికల హాస్టల్ సూపరింటెండెంటు కార్యాలయం మీదకూడ దాడిచేసి పర్నిచర్‌ను, రికార్డులను తగులబెట్టారు.

పోలీసులు అక్కడికిచేరుకోగానేవిద్యార్థులు చెల్లాచెదరై పోయారు. కాని కొంతమంది విద్యార్థులు పోలీసులపై రాళ్ళుదువ్వి మరీ పారిపోయారు.

తరువాత బాలికల హాస్టల్లోవున్న ఒక కారుకు విద్యార్థులు నిప్పుపెట్టారు.

అప్పుడు సాయుధ పోలీసు బలగాలు యూనివర్శిటీ ఆవరణలో దిగాయి.

నలుగు ఫైర్ ఇంజన్‌లువచ్చి మంటలను ఆదుపులో పెట్టాయి.

రాజ్‌నారాయణ్–ఆరోరాల మధ్య తిరిగి ఘర్షణ

రాజ్యసభ కార్యక్రమాలకు గంటఅంతరాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

రాజ్యసభలో యస్. యస్. పి. సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్, కాంగ్రెసు సభ్యుడు శ్రీ అర్జున ఆరోరాలమధ్య తిరిగి నేడు ఘర్షణ జరిగింది.

సభ్యులిద్దరిమధ్య ఘర్షణవల్ల సభా కార్యక్రమాలకు ఒకగంటపాటు అంతరాయం ఏర్పడింది. గత వదిరోజులలో వీరిద్దరి మధ్య ఘర్షణ జరగటం యిది రెండవసారి.

పరిశ్రమల వ్యవహారాలమంత్రి శ్రీ దినేష్ సింగ్, శ్రీ ఎ.డి. పాండే (కాంగ్రెసు ప్రతిపక్షం) ప్రశ్నలకుసరిగా సమాధానం యివ్వటం లేదంటూ ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ యస్. యస్. మిశ్రా లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌తోఘర్షణ ప్రారంభమయింది

శ్రీమిశ్రా మాట్లాడిన తరువాత శ్రీ అర్జున్ ఆరోరామాట్లాడుతూ ఏదో చెప్పబోతుండగా శ్రీరాజనారాయణ్‌మధ్యలో జోక్యంచేసుకుంటూ సభాధ్యక్షుణ్ణి ఉద్దేశించి ఇలా అన్నారు: అర్జున్‌కో తిమిర్ కిఖాదు (మీరు అపరుష్యనికి బాధ్యత వేర్పండి)

సభాధ్యక్షుడు మొదటి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పైనే రూలింగ్ యివ్వవలసినప్పుడు శ్రీ ఆరోరా ఎలా పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తగలరని శ్రీ రాజ్ నారాయణ్ అన్నారు. శ్రీ నారాయణ్ వ్యాఖ్యానంతో రెచ్చిపోయిన శ్రీ ఆరోరా తిరిగి ఏదో వ్యాఖ్యానించారు. దానికి సమాధానంగా తిరిగి శ్రీ రాజ్ నారాయణ్ ఏదో అన్నారు. సభ్యులిద్దరి వ్యాఖ్యానాలను సభాధ్యక్షులు తొలగించారు.

ఆరోరావ్యాఖ్యానంచేయటంతోసభాధ్యక్షులు శ్రీ జి. యస్. వఫక్ మాట్లాడుతూ, వ్యాఖ్యానాన్ని ఉపసంహరించుకోవలసిందిగాకోరారు. అర్జున్ ఆరోరా వ్యాఖ్యానానికి ముందుగా శ్రీ రాజ్‌నారాయణ్ ఏమని వ్యాఖ్యానంచేశారని శ్రీ జి. ఎ. అహ్మద్ తదితర సభ్యులు ప్రశ్నించారు.

శ్రీ మిశ్రా లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై సమాధానమిచ్చేందుకు అనుమతివ్వనందువలన తాను వ్యాఖ్యానం చేశానని ఆరోరా అన్నారు. శ్రీ రాజ్‌నారాయణ్ వ్యాఖ్యానంతో రెచ్చిపోయి 'చక్రవర్తి'తోకలని సమాధానమిచ్చానని శ్రీ ఆరోరా అన్నారు.

శ్రీ ఆరోరా సభాధ్యక్షుని ఆదేశాన్ని పాటించి, వ్యాఖ్యానాన్ని ఉపసంహరించుకోవాలని శ్రీ రాజ్‌నారాయణ్ కోరారు.

రాజ్‌నారాయణ్ అంతకు ముందు ఏమిచెప్పింది, తాను వినలేదని అందువలన శ్రీ ఆరోరా తన వ్యాఖ్యానాన్ని ఉపసంహరించుకోవాలని శ్రీ వఫక్ అన్నారు.

ఇతర సభ్యుల వ్యాఖ్యానాలతో బాధపడే సభ్యులు, తిరిగి సమాధానం చెప్పేబదులు సభాధ్యక్షుని రక్షణ కోరవచ్చునని అన్నారు అది సభ హుందాతనమని అన్నారు.

గతంలో సభ్యులిద్దరు ఘర్షణ పడినప్పుడు ఒకరికి బాధకలిగించే మాటలను అనరాదని నిర్ణయించడం జరిగిందని సభా నాయకుడు శ్రీ కె. కె. షా జోక్యంచేసుకుంటూఅన్నారు వ్యక్తిపరమైన వ్యాఖ్యానాలు చేయరాదని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

పరయిన సమాధానం తెలియకుండా యిచ్చిన ఉత్తర్వులు ఉపసంహరించుకొనాలని శ్రీ ఆరోరాకోరారు.

సమస్యపై శ్రీవఫక్ తర్కణజరుగుతుండగా శ్రీ ఆరోరా రాజ్యసభ కార్యదర్శికి ఒకచీటీ పంపించి బయటకు వెళ్ళిపోయారు.

శ్రీ ఆరోరా విషయం తర్చిస్తున్నప్పుడు ఆయన బయటకుపోరాదని, క్రతిపక్ష సభ్యులు కొంతమంది అన్నారు.

లక్నోకు వెళ్లవలసివున్నందున శ్రీఆరోరా త్వరగా బయటకు పోయారని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

సభలో శీఘ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడటంతో సభను వాయిదా వేశారు.

లంచ్ విరామ సమయం తరువాత తిరిగి సభసమావేశమయినప్పుడు శ్రీ వఫక్ మాట్లాడుతూ సభ కార్యక్రమ రికార్డులను పరిశీలించానని అన్నారు.

తన వ్యాఖ్యానాన్ని విరమించుకోవలసిందిగా శ్రీ ఆరోరాను కోరాను. అయితే అది జరగలేదు. అందువలన రికార్డులనుండి దానిని తొలగిస్తున్నాను.

శ్రీ - జ్‌నారాయణ తన వ్యాఖ్య చేయకుండా వుండవలసిందని శ్రీవఫక్ అన్నారు.

జ్యోతిబాసు ఖండన

కలకత్తా, డిసెంబరు 4

రాష్ట్రంలో ఆటవిక చర్యలు పెచ్చు పెరుగుతున్నాయని పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ చేసిన విమర్శను హోంమంత్రి శ్రీ జ్యోతిబాసు (మార్క్సిస్టు) నేడు ఖండించారు.

శాంతిభద్రతలు మృగ్యం అయినాయని ముఖ్యమంత్రి చెప్పటం సరి కాదని విమర్శించారు.

ముఖ్యమంత్రి అంచనాప్రకారం కేంద్ర ప్రభుత్వ జోక్యానికి అవకాశంఏర్పడినట్లుగా భావించవచ్చా? అని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్తూ ముఖ్య మంత్రి తన ప్రభుత్వాన్ని తానే స్వయంగా విమర్శించుకుంటున్నారు. ఏ రాష్ట్రంలో అయినా శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లితే రాష్ట్రపతి పరిపాలన బాధ్యతలు స్వీకరించవచ్చు" అని జ్యోతిబాసు అన్నారు.

మార్క్సిస్టుపార్టీ-బంగ్లా కాంగ్రెసులమధ్య ఈ తగాదా దృష్ట్యా, యింకా ఐక్య సంఘటన కొనసాగుతుందా? అని ప్రశ్నించగా "ఇది తగాదా కాదు. వైఖరి విషయంలో వున్న తేడా మాత్రమే. ఏమైనా ఐక్య సంఘటనలో పనిచేసే పద్ధతి మాత్రం ఇది కాదు అన్నారు.

మరో ప్రశ్నకు జవాబుయిస్తూ బంగ్లా కాంగ్రెస్ సత్యాగ్రహం "రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన నెలకొల్పటానికి లేదా మార్క్సిస్టేతర ప్రభుత్వాన్ని యత్నమే అన్నారు. అయితే ఈ లక్ష్యాల సాధన బంగ్లా కాంగ్రెస్ సత్యాగ్రహం ప్రారంభించిందని తాను చెప్పజాలనని అన్నారు. అయితే ఈ లక్ష్యాల సాధన బంగ్లా కాంగ్రెస్ సత్యాగ్రహం ప్రారంభించిందని తాను చెప్పజాలనని అన్నారు.

కేరళలో రోడ్లపై బారకాసులు

మార్క్సిస్టుల విధ్వంసకాండ

కోజికోడ్, డిసెంబరు 4

కోజికోడ్ - కన్నూరు రోడ్డుపై అరమైళ్ళ పొడవునా గత సాయంత్రం మార్క్సిస్టులు కారు త్రమ్మురాలను, బండకాళ్ళను, పాత కరెంటు స్తంభాలను అడ్డంగా పెట్టారు.

ఈ ప్రాంతంలో బస్సులను ఆపి వాటిపై రాళ్ల వర్షం కురిపించగా, ఫలితంగా అనేక బస్సులు ధ్వంసమైపోయాయి ప్రయాణీకులు కూడా గాయపడినట్లు అధికారులు తెలిపారు

ఒకవైపు పోలీసులు ఈ అడ్డంకులను తొలగిస్తుండగా మరో వైపు మార్క్సిస్టులు తిరిగి అడ్డంకులు పెట్టడమే కాకుండా పోలీసులపై రాళ్లు విసిరారని తెలియచ్చింది. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జీ చేశారు.

ఇక్కడికి 35 కిలోమీటర్ల దూరంలోగల పెరంబూర్‌వద్దకమ్యూనిస్టు మార్క్సిస్టుకార్యకర్తలకు జరిగిన ఘర్షణలో 12 మంది గాయపడ్డట్లు అధికారయంత్రంగా తెలియచ్చింది.

ఎరువులపై పన్ను రద్దుకై యోచన

లోక్‌సభలో వ్యవసాయ మంత్రి షిండే వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 4

గత బడ్జెటులో రసాయనిక ఎరువులపై శ్రీమురార్జీ వేసిన పన్నును ఉపసంహరించాలనే సూచనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని నేడు లోక్‌సభలో ఆహార, వ్యవసాయ శాఖా స్టేట్‌మంత్రి శ్రీ ఎ.పి. షిండే, ప్రశ్నోత్తరాలసమయంలో చెప్పారు.

ఈ సమస్యపై నిర్ణయం తీసుకునే ముందు చాలా మంది మంత్రులను సంప్రదించవలసి ఉంటుందని శ్రీ రఘువీరసింగ్ శాస్త్రికి మంత్రి జవాబు చెప్పారు.

10 శాతం ఎక్సైజు పన్ను పెరిగిందటం వల్ల ఎరువుల వినియోగం పై ప్రభావమేమీ పడలేదని ఆయన శ్రీ షిండే అన్నారు.

ఎరువుల వినియోగం తగ్గిపోయిందనే అభిప్రాయం సరికాదనీ, గత రెండు సంవత్సరాల్లో సాధారణ ఎరువుల వినియోగం 13 నుండి 15 శాతం పెరిగిందని అన్నారు.

కారు ఢీ కొన్నందున కానిస్టేబుల్ మృతి

హైదరాబాదు, డిసెంబరు 4

గుంటూరు, ఓబుల నాయుడుపాలెంమధ్య డ్యూటీలోవున్న పోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి తప్పించుకొని పోయిన కారును పట్టుకునేందుకు పోలీసులు విమానేవి వుంచారు.

పోలీసు కానిస్టేబులు శ్రీ రమణయ్య అక్కడ కక్కడే మరణించారు.

రాగిటిగెల దొంగతనాన్ని అరికట్టేందుకు మద్రాసు కలకత్తా జాతీయ రహదారిపై గుంటూరు జాలూరు పోలీసు స్టేషను కానిస్టేబుల్స్ శ్రీయుతులు రమణయ్య, రామలింగరాజాను డ్యూటీలో పెట్టినట్లు యిక్కడ పోలీసు ప్రధాన కేంద్రానికి సమాచారం అందింది.

లైట్లులేనటువంటి ఒక కారు శ్రీ రమణయ్యను ఢీకొట్టి వెళ్ళిపోయింది. కారును అపేందుకు రెండవ కానిస్టేబుల్ శ్రీరామలింగరాజు చేసిన ప్రయత్నం విఫలమైంది.

1970 సం॥
విశాలాంధ్ర
డైరీలు
అమ్మకమునకు సిద్ధంగా ఉన్నవి
టేబుల్ డైరీ 3–00
పాకెట్ డైరీ[పర్సుకో] 1–75
పాకెట్ డైరీ 1–25
* పోస్టేజి, పార్సెల్‌ఛార్జీలు అదనం *
25% పైకం అడ్వాన్సుగా పంపిన ఆర్డర్లుకే ముందుగా పంపబడును.
విశాలాంధ్ర
పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు, విజయవాడ–2.
బుక్ హౌస్
సుల్తాన్‌బజార్ : హైద్రాబాద్

'పరిస్థితి మెరుగు పడకపోతే ప్రభుత్వం నుండి విరమణ'

బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ ప్రకటన

'అనస్థుడైన మంత్రి' రాజీనామా చేయడం మంచిదని సలహా

కలకత్తా, డిసెంబరు 3

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిమెరుగుపడకపోతే తాము ప్రభుత్వాన్నుండి వైదొలుగుతామని, రాష్ట్రంలో పురకొల్పబడుతున్న అనాగరిక చర్యల్లో తాము భాగస్వామి కాదలచలేదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేడిక్కడ ప్రకటించారు.

"పోలీస్‌శాఖామంత్రి ఆశాఖను నిర్వహించలేనిపక్షంలో ఆయన దాన్ని వదిలివేయాలి. ఆయన ఆశాఖకు అనర్హులైనప్పుడుదానిని పట్టుకొని కూర్చొనడం మంచిది కాదు" అని ఆయన చెప్పారు.

తన నిరాహార దీక్ష తుది రోజయిన నేడు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ శ్రీ ముఖర్జీ ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేయడానికి హోంశాఖను తాను తీసుకోబోతున్నట్లు తప్పుడు ప్రచారంప్రారంభమైందనిచెప్పారు.

"ఐక్యసంఘటన తన భాగస్వామ్యపార్టీకు మంత్రిత్వశాఖను కేటాయించినప్పుడు నేనెందుకు హోంశాఖను తీసుకుంటాను" అని ప్రశ్నించారు.

శ్రీ జ్యోతిబాసు పరిపాలనను నిర్వహించడంలో వైఫల్యంచెందారని ముఖ్యమంత్రి అన్నారు.

"పోలీసులు తనను ధిక్కరిస్తున్నారని ఐక్య సంఘటన సమావేశంలో తనంతట తానుగా అంగీకరించిన" శ్రీ జ్యోతిబాసు ఆ శాఖను వదిలివేయాలని బంగ్లా కాంగ్రెస ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీలధారా చేసిన డిమాండ్‌ను శ్రీ అజయ్‌ముఖర్జీ ప్రస్తావించడం ఇదే ప్రథమం.

ఈ పరిస్థితులు కొనసాగడాన్ని అనుమతించరాదని ఆయన అన్నారు.

"అనేకమంది పోలీసు తన్నుతారికాదులు. జిల్లా మేజిస్ట్రేట్‌లో నేను దర్యాప్తు జరిపాను" ఒక నిర్దిష్ట పార్టీ కార్యకర్తల సుండి వారికి అందిన ఆదేశాలవలని వారు విన్నపాలు వెలువరిస్తున్నారు అని శ్రీ ముఖర్జీ చెప్పారు.

పరిపాలనా యంత్రాంగం ఈ పద్ధతిలో పనిచేయడానికి, వారు (మార్క్సిస్టుపార్టీ) అధికారంలోకి తొంగిచూడడానికి ప్రతీకార చర్యలను ఎదుర్కొనవలసిన వస్తుందని వారు గుర్తించుకోవాలన్నారు.

"వారు (మార్క్సిస్టు పార్టీ) రాజకీయాలలో పరిపక్వత చెందవలసి వారు. దీనిని అవగాహన చేసుకోవాలి. పరిపాలన అంటే ఏమిటో వారు గుర్తించలేదు.

మంత్రివర్గం నిర్వహించ విధానాలు రూపొందించేది మాత్రమే. వాటిని అమలు జరుపవలసింది పరిపాలనా యంత్రాంగం అని శ్రీ అజయ్‌ముఖర్జీ అన్నారు.

ప్రస్తుత పరిస్థితులకు బాధ్యురాలైనపార్టీని ప్రజలు అదుపు చేయాలని శ్రీ ముఖర్జీ కోరారు. మంత్రులపై అసహనాయిక చేసే వారు ప్రజలనీ, కాబట్టి వారు తప్పుచేస్తున్నారని ప్రజలు భావిస్తే వారిని అధికారం నుండి తొంగిండగలరని చెప్పారు.

ఈ సంవత్సరం ప్రారంభంలో 14పార్టీల ఐక్యసంఘటన ఆవిర్భావాన్ని పేర్కొంటూ 32 అంశాల కార్యక్రమాన్ని అమలుజరుపడానికి వీలైన ఓటర్లు ఐక్యసంఘటనను అధికారంలోకి సంపూర్తిగా చెప్పారు. తన పదవులనుండినీ పెందుకొనేందుకు ఒక పార్టీ చేస్తున్న ప్రయత్నంవలన వచ్చిన ప్రస్తుత పరిస్థితులు వారెన్నడూ ఊహించలేదని తెలిపారు.

వర్గపోరాటం పేరుతో ఆ పార్టీ రైతాంగానికి వ్యతిరేకంగా రైతాంగాన్ని, కార్మికులకు వ్యతిరేకంగా కార్మికులను రెచ్చగొడుతున్నదనీ, హత్యలు, లూటీలు, గృహదహనాలను, తుదకు మహిళలను అవమానపరచడాన్ని ప్రోత్సహిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ ముఖర్జీ అన్నారు.

తాను అధికారంకోసం లేనని, ప్రజలు కోరితేనాతెచ్చుటను వదిలివేసినట్లు ఎదవులు వదిలి చేస్తానని చెప్పారు.

రాష్ట్రంలో అరాచకసమస్యను తానెన్నడూ మంత్రివర్గంలో ప్రస్తావనకుతేలేదు శ్రీజ్యోతిబాసుచేసిన ప్రకటనను వస్తావిస్తూ, ఆ సమస్యలను చర్చకు పెట్టడానికి సరైన వేదిక ఐక్యసంఘటన అని, ఎడుమార్లు తాను దాటిని ప్రస్తావనకు తెచ్చానని చెప్పాడు. అయితే, ఉత్తరీర్మానాలు మినహా నిర్దిష్టంగా జరిగినదేదీ లేదన్నారు.

ఆ సమస్యను మంత్రివర్గం ముందుకు తీసుకురావడమంటే, అది తన రాజీనామాకోలేక ఆ మంత్రి రాజీనామాకోరితిస్తుందని. తత్ఫలితంగా ప్రభుత్వం విచ్ఛిన్నమౌతుందని. అది జరగకూడదని కోరుకుంటున్న దృష్ట్యా ఉద్దేశపూర్వకంగానే తానలా చేయలేదని తెలిపారు

శ్రీ అజయ్ ముఖర్జీ తన ప్రసంగంలో మార్క్సిస్టుపార్టీ పేరుగాని లేదా జ్యోతిబాసు పేరుగాని ప్రస్తావించలేదు. అయితే ఆయన ఎవరిని ఉద్దేశించి మాట్లాడారో ప్రేక్షకులకు సులువుగానే బోధపడిందని యు. ఎన్. ఐ. విలేకరి తెలుపుతున్నారు.

పార్టీల మధ్య ఘర్షణలు ఐక్యసంఘటన కార్యక్రమం అమలును నిరోధించాయని చెప్పారు.

ఈ విధమైన ఘర్షణల కన్నా హీనమైనది మరొకటి వుండబోదని, దీనివలన పీడన పోరాటంగా ఎలా పేర్కొంటారో తనకు ఆశ్చర్యంగా వుందన్నారు. ఇది కేవలం అధికారం కొరకు పోరాటం మాత్రమే నన్నారు. ఈ అంతర్గత పోరాటాలకు స్వస్తి చెప్పనిదే, దట్ట వ్యతిరేక కార్యకలాపాలను అణచివేయనిదే, పోలీసులను మరింత క్రియాశీలురను చేయనిదే రాష్ట్రానికి విముక్తి తప్పదన్నారు.

అదనపు భూమి స్వాధీనం పేరుపై భూ సంబంధి నిర్ణయాలను ఆ పార్టీ ఇల్లు నుండి నడిచేస్తుందన్నారు.

ఐక్య సంఘటనలో వచ్చిన తప్పుల ద్వారా వీటిని అపు చేయాలని ప్రయత్నించామని, తీర్మానాలను ఆమోదించడం తప్ప మరేమీ సాధింపబడలేదన్నారు. ఆ తీర్మానాలు చెత్తబుట్టపాలైనవని చెప్పారు.

వారిని సరిదిద్దడానికి మరేమార్గంలేకనే ఈ సామూహిక నిరాహారదీక్షకు పూనుకున్నామని, వారిని హెచ్చరించడంకోసమని శ్రీ అజయ్‌ముఖర్జీ చెప్పారు.

ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేయడానికి తాను ఖర్చ ఎన్నుకున్నానని మార్క్సిస్టు పార్టీ చేసిన ఆరోపణను ఆయన త్రోసిపుచ్చారు. వారిచేతులలోనే సత్తా వున్నది తమ తప్పులను దాచుకునేందుకు వారు మాత్రమే ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేయగలరు అని ఆయన అన్నారు.

తమ శాంతియుత నిరసనపై శ్రీ ఖాళీ ప్రాయాన్ని శ్రీ ముఖర్జీ కోరారు.

నా అహింసావాదం బలహీనత కాదు. తమం ప్రాణాన్నివ్వాలిగాని తీసుకోరాదు మా సిద్ధాంతాలను వదులుకోము మంత్రి పదవిని హాం చెప్పుకొని వదిలివేసినట్లు వదిలి వెళ్తాం అని శ్రీ ముఖర్జీ చెప్పారు.

జ్యోతిబాసు నిరాకరణ

రాష్ట్రంలో పోలీసులు "పూర్తిగా విశ్వస్తులై" వున్నారని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడు నిరాకరించారు.

బదిరీలు లేదనిపించుట వలన పోలీసులు తమ విధులను నిర్వర్తించడానికి భయపడుతున్నారన్న ముఖ్యమంత్రి అభిప్రాయాన్ని శ్రీ జ్యోతిబాసు త్రోసిపుచ్చారు.

ఇది వాస్తవానికి పూర్తిగా భిన్నమైనది. అటువంటి ఫిర్యాదులను ముఖ్యమంత్రి తన కెప్పుడూ చెప్పలేదని శ్రీ జ్యోతిబాసు నేడొక ప్రకటనలో తెలిపారు.

ముఖ్యమంత్రి భవిష్యత్‌లో అటువంటి బహిరంగ ప్రకటనలు చేయకుండా ఆ ఫిర్యాదులను తనకు తెలుపుతారని ఆశిస్తున్నానన్నారు.

ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పడినదగు సంతోషంగాలేని కొందరు పోలీసులు క్రమశిక్షణా రాహిత్యానికి ఒడిగట్టినదుకు, వారి నిర్వహణను ఉపేక్షించేందుకు మాత్రమే ముఖ్యమంత్రి ప్రకటనలు తోడ్పడుతాయన్నారు.

అటువంటి ప్రకటనలవలన ఏర్పడే చిక్కులను అత్యధిక పోలీసులు, ప్రజల సహాయంతో ప్రభుత్వం అధిగమించగలదని తాను విశ్వసిస్తున్నానన్నారు.

భారత్ సహకారంతో ఇరాన్‌లో రైల్వేవాగన్ల వుత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 3

భారత్ సహకారంతో ఇరాన్‌లో రైల్వే వాగన్లను వుత్పత్తి చేసేందుకు అవసరమగు డబ్బాలు, సాంకేతిక సహాయానికి సంబంధించిన షరతులను రూపొందించడానికి భారత్-ఇరాన్ దేశాలు నేడు అంగీకరించాయి. యిరు దేశాల మధ్య జరుగుతున్న చర్చలు జరిగిన అనంతరం పై అంగీకారం కుదిరింది.

భారతదేశాన్నుండి రైల్వే కోచ్‌లను కొనుగోలు చేయడానికి చర్చల సందర్భంలో ఇరాన్ ఆసక్తి కనబరిచింది.

ఇరాన్‌కు రైల్వే విడిభాగాలను సరఫరా చేయడానికి భారతదేశం అంగీకరించింది

చర్చలలో పాల్గొన్న ఇరాన్ ప్రతినిధివర్గానికి ఇరాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖలోని డైరెక్టర్ జనరల్ పీర్‌వాడ్ నాయకత్వం వహించారు.

భారత ప్రతినిధి వర్గానికి పారిశ్రామికాభివృద్ధి శాఖలోని అడిషనల్ కార్యదర్శి శ్రీ కె. దాలచంద్రన్ నాయకత్వం వహించారు.

కేంద్రప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 3

కేంద్ర ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాలనుంచి 55 సంవత్సరాలకు తగ్గించే ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఏదీ లేదని కేంద్ర హోమ్ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ విద్యాధరబాబ్ శుక్లా నేడు రాజ్యసభలో శ్రీ సురాజ్ ప్రసాద్, శ్రీ ఎ. డి. మణీలకు తెలియజేశారు.

రాష్ట్రమత్స్య శాఖ మంత్రితో బహిరంగ చర్చలు

హైదరాబాద్, డిసెంబరు 3

రాష్ట్రంలో చేపల పెంపకం కేంద్రాలను ఎన్నిక చేసే విషయాన్ని గురించి ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం నిపుణుల బృందం రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి శ్రీ యస్.ఆర్.వి. యస్. అప్పలనాయుడుతో నేడు చర్చించింది

చేపలుపట్టే రేవుల నిర్మాణానికి అనువైన పవిత్ర రేవులనుగురించి మంత్రి నిపుణుల బృందానికి వివరించారు.

రాష్ట్రంలో చేపల పెంపకం కేంద్రాలను ఏర్పాటు చేయడంపై సిఫారసు చేయడానికి నిపుణుల బృందం అనుకూలత తెలిపిందని తర్వాత ఆనంతరం మంత్రి తెలియజేశారు.

కొత్తపట్టణం ఉప సర్పంచ్‌గా కమ్యూనిస్టు

కొత్తపట్టణం, డిసెంబర్ 4

కొత్తపట్టణం పంచాయతీలో నవంబరు 28 వ తేదీన జరిగిన ఉపఎన్నికలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ కృష్ణస్వామి అయ్య అధిక వోట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. నవంబరు 29 వ తేదీన జరిగిన పంచాయతీ సమావేశంలో శ్రీధరాయ్యను ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ ఉపసర్పంచ్ కనకమ్మపూడి లక్ష్మీనారాయణ చనిపోయినందున ఈ పదవుడు యీ ఉప ఎన్నిక జరిగింది. కాంగ్రెసు అభ్యర్థి పోటీలో ఓడిపోయారు.

గాంధీ శతజయంతి అనంతర కార్యక్రమం

హైదరాబాద్‌లో

హైదరాబాద్, డిసెంబరు 4

గాంధీ శత జయంత్యుత్సవ అనంతరం కార్యక్రమంలో ఆంధ్ర మహిళా సభవారు ఏర్పాటుచేయబడిన జాతీయ సదస్సును విన్న రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయిదేశాయి ప్రారంభోత్సవం జరిగాయి.

జాతీయ సదస్సులోపాటు ఒక శిబిరం కూడా 5 రోజుల పాటు నిర్వహింపబడుతుంది.

మహిళా పిల్లల విభాగపు కమిటీ అధ్యక్షురాలు ఈ శిబిరం ఏర్పాటు చేయబడింది.

తెలంగాణాలో జూనియర్ కళాశాలలు

హైదరాబాదు, డిసెంబరు 3

1969 70 విద్యా సంవత్సరంనుండి రెండు సంవత్సరాల ఇంటర్‌మీడియెట్ కోర్సు ఆంధ్రలో ప్రారంభమైంది. కాని తెలంగాణా ప్రాంతంలో 10 వ తరగతి పరీక్షలు జరుగుతున్నందున జూనియర్ కళాశాలలను అప్పుడు ప్రారంభించలేదు. 1970 జనవరినుండి తెలంగాణాలో జూనియర్ కళాశాలలు ప్రారంభమౌతాయి. దీన్ని పురస్కరించి ప్రకటన ననుసరించి జూన నగరాలలో తప్ప మిగతా తెలంగాణా ప్రాంతంలో జూనియర్ కళాశాలలుగా మార్చుచేసేందుకు ప్రభుత్వం కాన్కాలికంగా కొన్ని హైస్కూళ్ళను ఎన్నికచేసింది.

ఈ సందర్భంగా ప్రభుత్వం ఒక వివరణ ప్రకటనను విడుదల చేసింది. జూనియర్ కళాశాలల ప్రారంభానికి ప్రభుత్వం నిర్దేశించిన షరతులు ప్రకారం స్థానిక కళాశాల కమిటీలు 1969 డిసెంబరు 15 లోగా నివేదికలు పంపాలని పూర్తిచేయాలని ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వం నిర్దేశించిన షరతులను పూర్తిచేస్తేనే జూనియర్ కళాశాలను ప్రారంభించడం జరుగుతుంది.

సీతవాదుల అభ్యర్థిగా కుంతే

డిప్యూటీ స్పీకర్ పదవికి

న్యూఢిల్లీ, డిసెంబరు 3

లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవికి శ్రీ స్వైల్ బోటిచేసే ఎత్తులో తమ అభ్యర్థిగా శ్రీ డి కె కుంతే (డి కె డి)ను పోటీ పెట్టాలని ప్రతిపక్ష కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘం తదితరులు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీ, డి ఎం. కె, వారీలు శ్రీ స్వైల్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నట్లు తెలియవచ్చింది.

ప్రతిపక్షంలో చీలికకు ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు రామసుబాగ్‌సింగ్ పిలుపన తెలిపాడు.

అస్సాంలో కొత్త రాష్ట్రం ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 4

"మేఘాలయ" పేరుతో అస్సాంలో స్వయం ప్రతిపత్తిగల కొండ ప్రాంతాల రాష్ట్రం ఏర్పాటుకు వీలు కలిగిస్తూ పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

ఇందుకు సంబంధించిన ముసాయిదా బిల్లును మంత్రివర్గం నేటి సమావేశంలో ఆమోదించింది. వ్యవధిగుంపే ఆ బిల్లును పార్లమెంటు ఈ సమావేశం కాలంలోనే పరిశీలనకు తీసుకొంటుంది. లేనిపక్షం లో వచ్చే సమావేశంలో తీసుకుంటుంది.

అస్సాంలో కొండప్రాంతాల రాష్ట్రం ఏర్పాటుకు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లుకు పార్లమెంటు ఇదివరకే ఆమోదించింది. రాజ్యాంగంలో నిర్దేశించినట్లు 50 శాతం శాసనసభ్యుల ఆమోదంకూడా ఇటీవల లభించడంతో బిల్లు తుదిరూపు కలిగింది.

ప్రభుత్వ యాజమాన్యంలోని ధిపీసంబంధ సంస్థను కార్పొరేషన్‌గా మార్చాలనికూడా మంత్రివర్గం నిర్ణయించింది.

అత్యవసర సరుకుల చట్టం కాలాన్ని పొడిగించాలన్న ప్రతిపాదనను ఆమోదించింది.

ఇందుకు అన్నిరాష్ట్రాలు తమఆమోదాన్ని తెలిపినట్లు తెలియవచ్చింది

గతరాత్రి వారణాసిలో చెలరేగిన మత కలహాలపట్ల కేంద్రము తీవ్ర ఆందోళనగా వ్యవహారాల కమిటీ నేడు ఆందోళనను వ్యక్తం చేసింది

ఈ సంఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెప్పించాలని నిర్ణయించింది. దేశంలోని మత పరిస్థితిని ఈ కమిటీ సమీక్షించింది.

రొడీషియా సమస్యపై

ఆసియా - ఆఫ్రికా దేశాల మహాసభ

భారతదేశం చొరవ తీసుకోవాలన్న సూచనకు విదేశాంగ మంత్రి సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబరు 4

రొడీషియాలో స్మిత్ పాలనను అంతమొందించేందుకు పథకాన్ని సిద్ధం చేసే నిమిత్తం ఆఫ్రో-ఆసియన్ మహాసభ ఏర్పాటుకు భారత్ చొరవ తీసుకోవాలని నేడు రాజ్యసభలో శ్రీ చిత్త బాసు చేసిన సూచనను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

రొడీషియాలోని పరిస్థితిని మార్పు చేయడంలో బ్రిటన్ విఫలం సంయుక్త ఐరాసగా భారత్ కామన్వెల్త్‌ను బహిష్కరించాలని నభలో పదేపదేచేసిన డిమాండను శ్రీ దినేష్ సింగ్ తిరస్కరిస్తూ వైఖరివలన ఎరిగిస్తామని సమాధాన మిచ్చారు.

"ఈ విషయంలో మన వైఖరి ఏమిటో అందరికీ తెలుసు. కామన్వెల్త్‌ను బహిష్కరిస్తే రొడీషియా సమస్యకు పరిష్కారంలభిస్తుందని ప్రభుత్వం భావిస్తే అందుకు మనం వెనుకాడబోము" అని శ్రీ సింగ్ వివరించారు.

కామన్వెల్త్‌లో సభ్యురాలగా ఉన్నంత మాత్రాన సమస్య పరిష్కారం కాకుండా భారత్ అడ్డుతగలబంలేదు ఇటువంటి సమస్యలపై ఒత్తిడి తెచ్చేందుకు కామన్వెల్త్ సభ్యత్వం భారతకు ఎంతో సహకరిస్తుందని మంత్రి అన్నారు.

రొడీషియా విమోచనకు అంతర్జాతీయ బలాన్ని సృష్టించాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని శ్రీ ముల్కా గోవిందరెడ్డికి శ్రీ సింగ్ సమాధాన మిచ్చారు.

రొడీషియాలోని మైనారిటీ శ్వేతజాతి పాలనను తొలగించేందుకు బలప్రయోగం చేయవలసిందిగా బ్రిటన్‌ను భారత్ యిదివరకే కోరిందని శ్రీ బాపేసగుప్తా విదేశాంగ మంత్రి సమాధాన మిచ్చారు.

కామన్వెల్త్ దేశాల అంశం కమిటీకి చెందిన నిర్వాహక బృందం చేసిన రెండు ముఖ్యమైన సిఫారసులను భారత్ సంపూర్ణంగా బలపరిచింది అని శ్రీదిత్తాను ప్రశ్నకు తొడర విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ జవాబు చెప్పారు.

ఆ రెండు ప్రధాన సిఫారసులు యివి: రొడీషియా నుండి తొలిదశలోకి దిగుమతి అవుతున్న వస్తువుల స్థానే కామన్వెల్త్ దేశాల వస్తువులను దిగుమతి చేయాలి.

రొడీషియా వస్తువులను తమతమ ఓడల్లో రవాణా చేసుకుంటూ కామన్వెల్త్ దేశాలు ఆంక్షలు విధిస్తూ జాసనాలు చేశాలి.

పాతబస్తీ షాపులో రాళ్ళు దోపిడీ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 3

పాతబస్తీలో మెయిన్‌రోడ్డుపై జెండా చెట్టువద్దగల ఒక షాపులో నేటి రాత్రి 9 గంటలకు దోపిడీ జరిగింది.

దాదూ రాజేంద్రప్రసాద్ రోడ్‌పై నున్న పౌర్ ఈస్టర్న్‌రోడ్‌వేస్ షాపులో కొందరు దుండగులు ప్రవేశించి అక్కడివున్న క్లర్క్ మీదనుండి అరిచి కాళ్ళు చేతులూ కట్టి నోట్లో గుడ్డలు కుక్కి షాపులో వున్న మూడు వేల ఆరు వందల రూపాయల రొక్కాన్ని తీసుకుని పారిపోయారు. ఇదంతా అయిదు నిముషాలలో జరిగిపోయింది రాత్రి 9 గంటలకు రోడు ఇంకా సందడిగా ఉన్న సమయంలోనే ఇది జరిగింది. షాపు ఉండుచోట దగ్గరగా మూసి తెరువనదాసి అనే క్లర్క్ లోపల కూర్చుని పేపర్ చదువుకుంటూండగా ముగ్గురు వ్యక్తులు లోపలకు ప్రవేశించి 'లోడీ' ఏమైనా ఉందా అని అడిగారట ఏమీలేదు అని క్లర్క్ సమాధానం చెప్పటం పూర్తి కాకుండానే వారు క్లర్క్ మీదనడి అతడ్ని క్రిందపడేసి నోట్లో గుడ్డలు కుక్కి చేతులూ కట్టి నోట్లో ఇనుపముక్కా. తుర్పణగా తెరువనదాసి తిరగబడి ఒక్కర్ని కరిచారట కూడా. వారు ముగ్గురూ కాక మరికొందరు కూడా లోపలికి ప్రవేశించి ఉండవచ్చునని త్రిపురదాసి అంటున్నాడు. ఈ లోగా ఆషాపులో ఎడమవైపు నున్న మరొకగదిలో డ్రాయర్లు పగులకొట్టి దుండగులు డబ్బు తీసుకుని ఆ షాపు వెనకవారిని పారిపోయారు. దాడి ద్వారానికి తాళంకప్పు వేయకుండా తగిలించి ఉంటుంది. షాపు వెనక మార్గంలో పెద్ద బస్సు కాలువ ఒకటి ఉన్నది. ఆ ప్రదేశం నిర్జనంగా ఉంటుంది. ఇదంతా ఎత్తుకం ప్రకారమే జరిగినది అ షాపు విషయాలన్నీ తెలిసినవారే ఇది చేసి ఉండాలని అనుకుంటున్నారు.

దుండగులు తమతో తాళాలు పగులగొట్టే సుత్తి, స్క్రూ డ్రైవర్ తదితర పరికరాలు తెచ్చారు. వాటిని షాపులోనే వదిలివేసి పారిపోయారు. ఈ వార్త వ్యాపార వర్గాలకు చాలా ఆందోళన కలిగించింది. ఈ షాపు ఉన్నతకార్యాలయం కలకత్తాలో వుంది.

భీమవరం శివారు గ్రామం రాయలంలో ఒక వ్యక్తిపై దాడి

భీమవరం, డిసెంబరు 3

భీమవరం శివారు రాయలంలో సూర్యారావు అనే వ్యక్తిని పట్టుగలు కొందరు వ్యక్తులు కర్రలతో, బల్లెములతో కలని కొట్టారు సూర్యారావుకు బలమైన దెబ్బలు తగిలాయి

అడ్డువెళ్లిన అతని తల్లినికూడా కొట్టారు. ప్రమాదకర పరిస్థితిలో యిద్దరినీ ఆస్పత్రిలో చేర్చారు.

పైవిషయాన్నిగూర్చిపోలీసు అధికారులను వాకబుచేయగా తమకు యేవిధమైన సమాచారం అందలేదన్నారు. పట్టణ పరిసర ప్రాంతంలో జరుగుతున్న ఘటనలవల్ల పోలీసు అధికారులు ఉదాసీనత వహిస్తున్నారు.

దినేష్ సింగ్‌కు ఆహారశాఖ?

న్యూఢిల్లీ, డిసెంబరు 4

కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన శ్రీ జగజీవన్‌రామ్ బొంబాయి ప్లీనరీ సమావేశానికి ముందుగానే కాంగ్రెస్ అధ్యక్షునిచేతనే ఆర్థికశాఖ బాధ్యతలు తీసుకోవాలని తీవ్రంగా యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయినట్లు డిసెంబరు 9 వ తేదీన అధికారయుతంగా ప్రకటించిన వెంటనే మంత్రి వర్గానికి శ్రీ జగజీవన్‌రామ్ రాజీనామా చేస్తారు. శ్రీ రామ్ అప్పుడే ప్రధాన మంత్రికి తన రాజీనామా లేఖను పంపినట్లు తెలుస్తున్నది.

బొంబాయి సమావేశం ముగిసేవరకు తన మంత్రివర్గంలో ప్రధాన మంత్రి పూర్తిగా మార్పులు చేయరని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ప్లీనరీ సమావేశాలకి ముందుగానే శ్రీ జగజీవన్‌రామ్ రాజీనామాచేస్తే ప్రధానమంత్రి కొన్ని శాఖాపరమైన మార్పులు చేయవలసి వుంటుంది.

అటువంటి పరిస్థితిలో ఆహారశాఖను శ్రీ దినేష్‌సింగ్‌కు యిచ్చి, ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్న విదేశ వ్యవహారాల శాఖను శ్రీ స్వరణ్‌సింగ్‌కు రక్షణశాఖతోపాటు యిస్తారని భావిస్తున్నారు.

పెడ్యూల్డ్ కులాల సంక్షేమ బాధ్యత

హోం శాఖ తీసుకోవాలని సిఫారసు

న్యూఢిల్లీ, డిసెంబరు 4

షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల సంక్షేమ కార్యకలాపాలన్నీ హోంమంత్రిత్వ శాఖ చూడాలని లోక్ సభకు సమర్పించిన నివేదికలో 20మంది సభ్యులుగల షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది.

ప్రస్తుతం ఈ సంక్షేమ కార్యకలాపాలను, హోంశాఖ, సాంఘిక సంక్షేమశాఖ పంచుకున్నాయి.

వీరి సర్వీసుల రక్షణను హోంశాఖ అజమాయిషీ చేస్తున్నది. మిగతా పనులన్నీ సాంఘిక సాంక్షేమశాఖ నిర్వహిస్తున్నది.

"ఇటువంటి విధానం పూర్తిగా అసంతృప్తికరమైనది" అని కమిటీ తన నివేదికలో పేర్కొన్నది

ఈ కమిటీకి శ్రీ డి పాలుమతారి అధ్యక్షులుగా వున్నారు.

సంక్షేమ భారమంతా రాష్ట్రాలపైననే పడుతున్నదని అందువల్ల ఈ శాఖలను రాష్ట్రముఖ్యమంత్రులు లేదా హోంశాఖా మంత్రులు నిర్వహించాలని తెలియచేసింది.

షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు కమిషనర్‌కు కన్నీసం కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషనర్ హోదా యివ్వాలని కమిటీ అభిప్రాయపడింది అధికారి పనులు బాధ్యతలను పార్లమెంటు శాసనరూపం మిచ్చాలని తెలిపింది.

అంటరానితనం సమస్య

దేశంలో ఏదో ఒక రూపంలో అంటరానితనం కొనసాగుతూనే వున్నదని కమిటీ తన నివేదికలో వ్యక్తపరచింది ఇది ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సాగుతున్నదనీ, దీనికి సంబంధించి దర్యాప్తు తీసుకున్న కేసులు చాలా తక్కువ అని పేర్కొన్నది.

తమకు భూములు కేటాయించాలనీ, భూములు నుండి తొలగించకుండా రక్షణ కల్పించాలనీ, తమ భూమిని యితరులకు బదిలీ చేయవద్దనీ ఈ తెగవారు ఆందోళన పెరిగిస్తున్నారని కమిటీ తెలిపింది.

సహకార రంగం, ప్రత్యేకంగా వారి కొరకు ఏర్పాటు చేసిన సంఘాలలోకూడా వారికి చెందవలసిన వాటా, సౌకర్యాలు లభించటం లేదని యిది నిధుల కొరతవల్ల, మేనేజ్‌మెంటు లోపంవల్ల జరుగుతున్నదని కమిటీ తెలిపింది.

ఈ కమిటీ నివేదిక రాష్ట్రాల్లో వ్యక్తంచేసిన షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పరిస్థితి పరిశీలించింది.

వారికి సర్వీసుల విషయంలో కల్పించిన సౌకర్యాలను గౌరవించడం కన్నా ఎక్కువగా నిరాకరించడం జరిగిందని కమిటీ పేర్కొన్నది.

ఈ తెగలకు చెందిన సెకండరీ, కాలేజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, స్టయిపెండ్‌లు తగినంతగా లేవని కమిటీ అభిప్రాయపడింది.

మధ్యప్రదేశ్‌లోని బస్తర్ జిల్లాలోనూ, రాజస్థాన్‌లోనూ ఈ తెగల్లో గల అంటువ్యాధులను యింకా నిర్మూలించటం జరుగలేదని తెలిపింది

మారుమూల ప్రాంతాల్లోగల వీరికి త్రాగే నీటి కొరత తగ్గించాలని, నీటి పారుదల సౌకర్యాలు, గృహ వసతులు కల్పించాలని కమిటీ సిఫారసు చేసింది.

మొహిత్ సేన్ ప్రసంగం

హైదరాబాద్, డిసెంబరు 4

మార్క్సిస్టు ఎమ్యెల్యే సర్వశ్రీ మొహిత్ సేన్ బి. యం. పి. ఎ. హోటల్ రేవు జరిగే సమావేశంలో శ్రీ మోహన్ సేన్"కాంగ్రెసుపార్టీలో రిలీజ్ - మార్క్సిస్టు దృక్పథం" అన్న అంశంపై ప్రసంగిస్తారు.

అంతర్ కళాశాలల ఆటల పోటీలు

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, డిసెంబర్ 2

స్థానిక సర్.సి.ఆర్.ఆర్. కళాశాలలో నిర్వహించబడిన సి జోన్ ఇంటర్ కాలేజియేట్ ఆటల పోటీలలో 17 కాలేజీలనుండి టీములు పాల్గొన్నాయి. నవంబరు 30వ తేదీతో ముగిసిన ఈ పోటీలలో, విజేతలైన కాలేజీ టీములు ప్రకటించబడినాయి.

క్రికెట్ : విన్నర్స్ : సర్. సి ఆర్.ఆర్. కళాశాల, ఏలూరు, రన్నర్స్ : ఎస్. ఆర్. ఆర్. అండ్ సి.వి.ఆర్,కళాశాల విజయవాడ.

టెన్నిస్ : విన్నర్స్ : సర్. సి. ఆర్. ఆర్. కళాశాల ఏలూరు, రన్నర్స్ : హిందూ కళాశాల, మచిలీపట్నం

పుట్‌బాల్ : విన్నర్స్ : సర్. సి ఆర్. ఆర్. కళాశాల. ఏలూరు, రన్నర్స్ : నోబుల్ కళాశాల, మచిలీపట్నం.

హాకీ : విన్నర్స్ : సర్. సి. ఆర్. ఆర్. కళాశాల ఏలూరు. రన్నర్స్ : నోబుల్ కళాశాల,మచిలీపట్నం.

బాస్కెట్‌బాల్: విన్నర్స్ : సర్. సి.ఆర్. ఆర్. కళాశాల, ఏలూరు, రన్నర్స్ : కె. వి. ఎన్. కళాశాల, విజయవాడ.

టేబుల్ టెన్నిస్. విన్నర్స్: డి. ఎ ఆర్. కళాశ

ప్రజాశ్రేణి ఇందిరాగాంధీని బలపరచడంలో మార్క్సిస్టుపార్టీ చేస్తున్న గడసాయము

వాస్తవ పరిస్థితులను గుర్తించలేని వారి పిడివాద సిద్ధాంతాలపై

రాజమండ్రి సభలో శ్రీ రాజశేఖరరెడ్డి విమర్శ

[విశాలాంధ్ర విలేకరి]

రాజమండ్రి, డిసెంబర్ 4

"మార్క్సిస్టులు-మమ్మల్ని - రివిజనిస్టులని, కాంగ్రెసు తోకలని అన్నారు. నేడు వారు అందరికన్నా ముందుగా ఇందిరా గాంధీని బాహాటంగా బలపరుస్తున్నారు. మేము చెబుతూ వచ్చిందే-నేడు వారు అమలు పరుస్తున్నారు." అని ఇచ్చట జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి మార్క్సిస్టుల అపసవ్య ధోరణి గురించి నిశితంగా విమర్శించారు.

రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన డిసెంబరు 1 వ తారీఖున సుబ్రహ్మణ్య మైదానంలో బహిరంగసభ జరిగింది. బహిరంగసభకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ వహించారు.

కమ్యూనిస్టుపార్టీ పట్టణదేవాలయాల తరపున శ్రీ రాజశేఖరరెడ్డికి పూలమాలలు వేశారు.

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ యింకా యిలా అన్నాడు.

కాంగ్రెసు వ్యక్తిగత తగాదాలతో చీరి పోలేదు విధానాల మీదనే నేడు చీరి పోయింది. సిండికేట్ దేశాన్ని తిరోముఖం పట్టించాలని చూస్తున్నది. భూసంస్కరణలు, జాతీయకరణలు లాంటివి సిండికేట్‌కు గిట్టవు. ఈ అంశాల మీదనే కాంగ్రెసు నేడు చీలిపోయింది.

మార్క్సిస్టుల అవసరమైన విధానాలం గురించి శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

"మార్క్సిస్టులకు ఒక పల్లవి వుంది. ఏ రాగమైనా. ఏ పాటైనా అదే పల్లవి. అందుకుంటారు. మమ్మల్ని రివిజనిస్టులు, కాంగ్రెస్ తోకలంటారు కాని నేడు వారికా "గతి"పట్టడంలేదు. వారు ఇన్నాళ్ళు చెప్పుకున్న దానికి వాస్తవ పరిస్థితులకు భిన్నత్వం ఏర్పడటం వలనే వాళ్ళలా ఇదుకున పడుతున్నారు.

ఇందిరాగాంధీ సిండికేట్ ఇదరూ అవి ఎదిరించి పోరాడేందుకు సిద్ధమవుతున్నారు దేశంలో ఎన్నున్న ఈ పరిణామాల్ని చూచే ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయం లాంటి దర్యాప్తు తీసుకోక తప్పింది కాదు. ఈ పోరాటాల్ని ఇంకా ముందుకు తీసుకు పోవాలని శ్రీ సూర్య నారాయణ అన్నాడు.

వృద్ధి నిరోధకులే అయినా. ఇందిరా గాంధీనే బలపరుస్తామంటాడు శ్రీ సుందరయ్యగారు ఇప్పుడు మాత్రం విరు కాంగ్రెసు తోకలు కావడం లేదా?

కమ్యూనిస్టుపార్టీ చేసిన పనే మార్క్సిస్టులు నేడు చేస్తున్నారు! అయితే అపని తాము చేస్తే పవిత్రమైనదనీ, కమ్యూనిస్టుపార్టీ చేస్తే కాంగ్రెసు తోక అనడం ఏమి రాజకీయం?

దేశంలో వస్తున్న పరిణామాలకు మంత్రాలు పర్చితే సరిపోదు. మితవాద శక్తులకు వ్యతిరేకంగా రెండు కమ్యూనిస్టు పార్టీలు కలసి పనిచేసినా సరిపోలేదు సిండికేట్‌ను ఓడించడానికి రెండు కమ్యూనిస్టు పార్టీలొనేగాక, దేశంలోని ప్రజాతంత్ర, అల్పుదయ పార్టీలతో, వ్యక్తులతో విశాలమైన ఐక్యసంఘటన కట్టాలి. వాస్తవ జీవితం మార్క్సిస్టులచేత ఈ సత్యాన్ని గుర్తింపజేస్తుందిగూడా

ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని గురించి శ్రీ రాజశేఖరరెడ్డి చెబుతూ ఇందిరాగాంధి అన్ని సంస్కరణలు అమలు జరుపుతుందని తమకు ప్రమేయలేదనీ ప్రజల సమీకరణ, ప్రజల పోరాటాలద్వారానే ఇది సాధింపగలమని అయన అన్నాడు.

గతంలో సమ్మె చేసినందుకు ప్రభుత్వోద్యోగుల సంఘాలను గుర్తింపు రద్దు చేశారు. కాని నేడు గుర్తించక తప్పదం లేదు. బెంగుళూరు కాంగ్రెసు సభలో ఇందిరాగాంధి ప్రవేశపెట్టిన దేశస్థూలాలను అమలుజరుపుటకు ప్రజల్ని సమీకరించాల్సిన అవసరముందని శ్రీ రాజశేఖరరెడ్డి పిలుపునిచ్చారు.

కాపనసత్యం శ్రీ చిట్టూరి ప్రభాకరి చౌదరి రాజమండ్రి మునిసిపాలిటీ నివాళికోసం ఏర్పరిచిన ప్రసంగించారు.

ప్రస్తుతం మున్సిపాల్టీలో అధికారంలో వున్న వారు మంచినీటి ఏర్పాటుకాన్ని ఏ విధంగా నీచు కొడుస్తున్నదీ ఆయన వివరించారు.

మున్సిపాల్టీలో పెరిగిపోతున్న అవినీతి, లంచగొండితనం గురించి కూడా తీవ్రంగా విమర్శించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ ప్రసంగిస్తూ 22సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత దేశమంతా అల్లకల్లోలంగా వుంది. కార్మికులూ, మధ్యతరగతి ఉద్యోగులు తమ హక్కుల సాధనకు పమ్మెలకు దిగుతున్నారు. తుపాకి గుళ్ళను ఎదుర్కొంటూ నాయకత్వం ఇస్తున్నారు. ఒకవేళ ఇందిరాగాంధీతోనే వుంటే ఆ ప్రభుత్వాన్నే బలపరచటానికి సిద్ధమయ్యారా?

కేంద్ర ప్రభుత్వాన్ని — కాంగ్రెస్ ప్రభుత్వాన్ని — కొన్ని విధివిధానాలు కలసి మన గొట్టబడిన సమయంలో ఎడిపోకుండా కూడాదే బాధ్యత తీసుకున్నారుగదా! గతంలో తమ పార్టీ వైఖరికి ఈ ఆచరణకూ పొసగుకుందా?

కాంగ్రెసు ప్రభుత్వానికి పిల్లనును ప్రకటిస్తూ రోజుకొక ప్రకటన చేస్తున్నారుగదా?

ఇదివరకు భారత కమ్యూనిస్టు పార్టీని కాంగ్రెసు తోకలన్న ప్రచారం ఎందుకు చేశారో ఆలోచించుకుంటున్నారా?

1967 ఎన్నికల ముందు కాంగ్రెసునుండి విడిపోయిన బంగ్లా కాంగ్రెసుతో కలసి కార్యక్రమ ప్రాతిపదికపై కలసి పనిచేసిన కమ్యూనిస్టు పార్టీ విధానాన్ని ఎవరు విమర్శించారు?

ఎన్నికల అనంతరం ఏమి చేశారు?

1969 మధ్యంతర ఎన్నికలలో బంగ్లా కాంగ్రెసు యొక్క వైఖరి తీసుకున్నారు?

కాంగ్రెసు నుండి చీలిన వర్గమే గనుక బంగ్లా కాంగ్రెసూ కాంగ్రెసు గోత్రికులేనని, వారితో కలిసిన కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్ తోకనీ చేసిన ప్రచారం గుర్తులేదా?

ఇందిరాగాంధి ఎల్లకీలు మోస్తున్నట్లు వ్యంగ్య చిత్రాలు తయారుచేసి పేపరు వంచి పెట్టారుగదా?

ఈ నాడు అనుసరిస్తున్న తమ విధానానికి పోల్చుకుని గతాన్ని గురించి ఏమి చెబుతారు?

ఈ ప్రశ్నలడగటంలో ఉద్దేశం ఈనాడు మార్క్సిస్టుపార్టీ వైఖరిని విమర్శించే ఉద్దేశంతోగాదు అలవ్యంగానైనా కీలక సమయంలో అసూత్రం వివేకం ప్రదర్శించినందుకు హర్షమే వెలిబుచ్చాం. కాని యిది అనుభవంలో కలిగిన వివేకంగా మార్క్సిస్టు నాయకులు అంగీకరిస్తే మరింత సంతోషించే వాళ్ళం. అది వారికి ఉపయోగంగా వుండేది దేశానికి మేలు జరిగేది.

నర్సల్ బరీ పంథాకు బాధ్యులెవరు?

చైనా అడుగుజాడల్లో నడిచిన ఇండియా నక్షిమా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం 'మాదల్లో విప్లవం - ఆచరణలో పోకర్లో శిష్యత్వం' చేసి చివరికి దుంపదుకు దర్యం పలితంగా విప్లవ ప్రతిభూతశక్తులు అవకాశం యివ్వటం. దాని పరిణామంగా కమ్యూనిస్టు ఉద్యమం తిన్నదెబ్బ చూచినతర్వాత మార్క్సిస్టుపార్టీ నాయకులకు నిద్ర మేల్కొలుపు జరిగింది. ఇంకా కళ్ళు నలుపుకునే స్థాయిలోనే వున్నారు.

తమ అవగాహనను అర్థ విమర్శద్వారా సరిచేసుకునే ప్రయత్నం చేయకపోవటంతో వీరి విప్లవ పథదాలమంతా నిజమేనని నిమ్మిన అనేక మంది చురుకైన కార్యకర్తలు ఆ పార్టీని వదిలి నక్సల్ బరీ పంథాకు వెళ్ళారు.

శ్రీ బసవపున్నయ్య పని తీరా దొంగకు ఎన్. సాల్మన్ పట్టుకొని దాన్యాన్ని కోర్టుకు స్వాధీనం చేశారు.

ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన

కాళహస్తి పంచాయితీ సమితి పూడి పంచాయితీకిచెందిన శేషమనాయుడు కండ్రిక గ్రామంలో పాఠశాల భవనానికి చంద్రగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ పి. రామసుబ్బారావు శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సమితి అధ్యక్షుడు శ్రీ కె. సి. రామిరెడ్డి అధ్యక్షత వహించారు

సాంఘిక సంక్షేమాధికారి శ్రీకృష్ణమూర్తి తదితరులు మాట్లాడారు.

అంజుమన్ తరక్కీ ఉర్దూ సభ

1970 జనవరి 10, 11 తేదీలలో హైదరాబాదులో

హైదరాబాద్, డిసెంబరు 3

అంజుమన్ తరక్కీ ఉర్దూ సాంకేతికాంశాల అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్‌లోని ఉర్దూ అధ్యాపకులు, కార్యకర్తల అరవ వార్షికోత్సవం హైదరాబాదులోని ఉస్మానియాలో 1970 జనవరి 10, 11 తేదీలలో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ హబీబుర్ రహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేరోజు ఉదయం ఉర్దూ ఉపాధ్యాయులు, లెక్చరర్ల సమస్యలపై సమావేశం మధ్యాహ్నం స్థానిక శాఖల ఆధ్వర్యాన సమావేశం జరుగుతాయి. మర్నాడు ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూభాష ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చల నిమిత్తం ప్రత్యేక సమావేశం జరుగుతుంది. సమావేశాలలో పాల్గొంటారు. హైదరాబాదు పట్టణ ప్రతినిధులు పాల్గొంటారు.

నమ్రత, ఆత్మ విమర్శల బదులు శుష్క పాండిత్య ప్రకర్ష

(4 వ పేజీ తరువాయి)

బూర్జువా నాయకత్వం ఇప్పుడెక్కడుంది. ఒకవేళ ఇందిరాగాంధీతోనే వుంటే ఆ ప్రభుత్వాన్నే బలపరచటానికి సిద్ధమయ్యారా?

కేంద్ర ప్రభుత్వాన్ని — కాంగ్రెస్ ప్రభుత్వాన్ని — కొన్ని విధివిధానాలు కలసి మన గొట్టబడిన సమయంలో ఎడిపోకుండా కూడాదే బాధ్యత తీసుకున్నారుగదా! గతంలో తమ పార్టీ వైఖరికి ఈ ఆచరణకూ పొసగుకుందా?

కాంగ్రెసు ప్రభుత్వానికి పిల్లనును ప్రకటిస్తూ రోజుకొక ప్రకటన చేస్తున్నారుగదా?

ఇదివరకు భారత కమ్యూనిస్టు పార్టీని కాంగ్రెసు తోకలన్న ప్రచారం ఎందుకు చేశారో ఆలోచించుకుంటున్నారా?

1967 ఎన్నికల ముందు కాంగ్రెసునుండి విడిపోయిన బంగ్లా కాంగ్రెసుతో కలసి కార్యక్రమ ప్రాతిపదికపై కలసి పనిచేసిన కమ్యూనిస్టు పార్టీ విధానాన్ని ఎవరు విమర్శించారు?

ఎన్నికల అనంతరం ఏమి చేశారు?

1969 మధ్యంతర ఎన్నికలలో బంగ్లా కాంగ్రెసు యొక్క వైఖరి తీసుకున్నారు?

కాంగ్రెసు నుండి చీలిన వర్గమే గనుక బంగ్లా కాంగ్రెసూ కాంగ్రెసు గోత్రికులేనని, వారితో కలిసిన కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్ తోకనీ చేసిన ప్రచారం గుర్తులేదా?

ఇందిరాగాంధి ఎల్లకీలు మోస్తున్నట్లు వ్యంగ్య చిత్రాలు తయారుచేసి పేపరు వంచి పెట్టారుగదా?

ఈ నాడు అనుసరిస్తున్న తమ విధానానికి పోల్చుకుని గతాన్ని గురించి ఏమి చెబుతారు?

ఈ ప్రశ్నలడగటంలో ఉద్దేశం ఈనాడు మార్క్సిస్టుపార్టీ వైఖరిని విమర్శించే ఉద్దేశంతోగాదు అలవ్యంగానైనా కీలక సమయంలో అసూత్రం వివేకం ప్రదర్శించినందుకు హర్షమే వెలిబుచ్చాం. కాని యిది అనుభవంలో కలిగిన వివేకంగా మార్క్సిస్టు నాయకులు అంగీకరిస్తే మరింత సంతోషించే వాళ్ళం. అది వారికి ఉపయోగంగా వుండేది దేశానికి మేలు జరిగేది.

నర్సల్ బరీ పంథాకు బాధ్యులెవరు?

చైనా అడుగుజాడల్లో నడిచిన ఇండియా నక్షిమా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం 'మాదల్లో విప్లవం - ఆచరణలో పోకర్లో శిష్యత్వం' చేసి చివరికి దుంపదుకు దర్యం పలితంగా విప్లవ ప్రతిభూతశక్తులు అవకాశం యివ్వటం. దాని పరిణామంగా కమ్యూనిస్టు ఉద్యమం తిన్నదెబ్బ చూచినతర్వాత మార్క్సిస్టుపార్టీ నాయకులకు నిద్ర మేల్కొలుపు జరిగింది. ఇంకా కళ్ళు నలుపుకునే స్థాయిలోనే వున్నారు.

తమ అవగాహనను అర్థ విమర్శద్వారా సరిచేసుకునే ప్రయత్నం చేయకపోవటంతో వీరి విప్లవ పథదాలమంతా నిజమేనని నిమ్మిన అనేక మంది చురుకైన కార్యకర్తలు ఆ పార్టీని వదిలి నక్సల్ బరీ పంథాకు వెళ్ళారు.

శ్రీ బసవపున్నయ్య పని తీరా దొంగకు

ఎలెక్ట్రికల్ సబ్ డివిజన్‌కు ప్రారంభోత్సవం

కాళహస్తిలో

కాళహస్తి, డిసెంబరు 3

కాళహస్తిలోని జూనియర్ ఇంజనీర్ కార్యాలయంలో ఎలెక్ట్రికల్ సబ్‌డివిజన్‌కు తిరుపతి డివిజనల్ ఇంజనీరు శ్రీ కె. అనంతశర్మారావు ఇటీవల ప్రారంభోత్సవంచేశారు. శ్రీ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఇంజనీరుగా ఈ కార్యాలయం పార్టీ పుచ్చుకున్నాడు.

ఈ తాలూకాలో విద్యుత్ విస్తరణద్విష్యాన్ సబ్ డివిజన్‌ను ప్రభుత్వం మంజూరు చేసిందనీ, సత్యవేడు తాలూకాలోని బత్తలపల్లం, సంతవేలూరు వరిదయ్యపాలెం, ప్రాంతాలకు యీ సబ్‌డివిజన్ సేవ చేయగలదని శ్రీ శర్మ వివరించారు.

పర్మిట్ లేకుండా ధాన్యం దొంగరవాణాచేసినందుకు శిక్ష

గూడూరు తాలూకా ముత్యాలపాడు వాస్తవ్యుడు శ్రీ కె. వెంకటరెడ్డి ఎర్మట లేకుండా ధాన్యం దొంగరవాణా చేసినందుకు ఒక సంవత్సరం కఠినశిక్ష, రు. 500 జరిమానా విధిస్తూ కాళహస్తి మజిస్ట్రేటు తీర్పిచ్చారు.

శ్రీ వెంకటరెడ్డి నెల్లూరుజిల్లా నుండి చిత్తూరు జిల్లాకు లారీలో 75 బస్తాలు పట్టు రవాణాచేశాడు

ఇతనిని ఈ మధ్య సత్యవేడు తాలూకా సరిహద్దులలో వరట్టూరు గ్రామంవద్ద. పుంగనూరు స్పెషల్ డిప్యూటి కలెక్టరు శ్రీ ఎన్.

కాంగ్రెసు శాసన సభ్యుని దౌర్జన్యం

హుస్నాబాదులో

కరీంనగర్, డిసెంబరు 3

రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి నిజామాబాదు జిల్లా కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ గ్రామంలో దాదాపు 300 మంది వ్యవసాయ కార్మికులు పేదరైతులు 150 ఎకరాలబంజరు భూములను ఆక్రమించుకున్నారు ఇందులో స్థానిక కాంగ్రెసుశాసనసభ్యుడు శ్రీ లక్ష్మీకాంతారావు స్వాధీనంలోవున్న చెరువు లోతట్టుభూమి 30 ఎకరాలు గలదు

ఈ పనితో శ్రీ లక్ష్మీ కాంతారావు అగ్రహావేశ ఆక్రమణ దార్లను బూములు తిట్టుతున్నారు.

అదేకాకుండా 60 మంది హరిజనులపై పోలీసులచేత తప్పుడు కేసులు పెట్టించాడు. ప్రభుత్వం తన చేతుల్లో వుందని, ప్రజలను బెదిరించు తున్నాడు.

ఎదుత్వం ఈ విషయంలో జోక్యంచేసి కొని పేదలు ఆక్రమించిన భూములకు పట్టాలు చెందేటి యివ్వాల్సివుంది. హరిజనుల పైన పోలీసు కేసులు ఎత్తివేయాలనికూడా కరీంనగర్ తాలూకా కమ్యూనిస్టు సమితి కోరుతూవుంది

నమ్రత, ఆత్మ విమర్శల బదులు శుష్క పాండిత్య ప్రకర్ష

(4 వ పేజీ తరువాయి)

శేషమట్టిన సాపెకలుంది. చింత తచ్చినా పులుపు చావలేదు. ఈనాడు తమ విధానాన్ని సమర్థిస్తూనవేందుకు పేకేలు పేకేలు ఏకధిగుపుగా వ్రాయవలసి వస్తోంది

తామింతకాలం అనుసరిస్తూ వచ్చిన రాజకీయ విధానానికి నేడు తాము అవసరంలో తీసుకుంటున్న వైఖరికి పొసగటంలేదు.

అందుకే భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని తీవ్రం చిత్రింపలేని విమర్శలను ఉన్నట్లు చెప్పి వ్యాసాలనూ ప్రారంభించారు.

భారత ప్రభుత్వ వర్గ స్వభావాన్ని విస్మరించడంలో బడా బూర్జువా వర్గం అనేదానిలో లేనట్లు భారత కమ్యూనిస్టు పార్టీ చెబుతున్నదనే ప్రాతిపదికమీద గడసాయం వ్రాయడంచేశారు. కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలు రాజకీయాధికారంలో వున్నది బూర్జువావర్గమనీ, అందులో బడా బూర్జువా వర్గం గణనీయమైన పలుకుబడి గలిగివున్నదనీ ఓపరించి జడింది. బూర్జువావర్గమంటే బడా బూర్జువావర్గం లేదని ఐనవవున్నయ్యగారి తెలా అర్థమయిందో? లేని విషయాన్ని ఉన్నట్లు చెప్పి యింత ప్రయాస దేనికి ఎదారో తెలియదు?

అసలు తమ యీనాటి రాజకీయ పద్ధయాలను గతంలో తమ కార్యక్రమం, తమ విధానాలప్రాతిపదికమీద సమర్థించుకోగలరా? కాలేనిపక్షంలో జరుపుచేయాలంటే గత తీర్మానాలు ప్రకటనలనుండి కావలసినన్ని ఉదాహరణలివ్వవచ్చు. బహుశా దీనిమీద వాదనకు దిగనుకుంటా

ఈ విషయం ఇంతగా ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే గతాన్ని తవ్వి బయటికి తీద్దామనిగాదు, కాస్త్రోహాస్త్రో తమ గతాన్ని గురించి వెనుకతిరిగి చూచుకునే నమ్రత, నిజాయితీ లేకపోవటంవల్ల ఈనాడు వారు అనుసరిస్తున్నవిధానం కొన్ని ముఖ్యసమస్యల మీద అవగాహనలో సరైనవిధానాలకు వచ్చేట్టు చేసినా మొత్తంమీద ప్రజాతంత్ర ఉద్యమ అభివృద్ధికి, ఐక్యసంఘటనలకు పటిష్టం కావటానికి నష్టం కలిగిస్తున్నాయి.

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ ప్రజాతంత్ర లక్ష్యంగా ప్రకటిస్తే తమ లక్ష్యం పీపుల్సు డెమాక్రసీ అన్నారు. ఈ సమస్య సిద్ధాంత పరమైన వాదోపవాదంగా వున్నంతకాలమూ పెద్దగా నష్టం లేదు. కార్యాచరణకు సంబంధించిన సమస్యగా ముందుకు వచ్చినప్పుడు దీని మంచిచెడులు తెల్సుకోవలసిన సమయం వచ్చింది. ఈ సమస్యను దాటవేయటంవల్ల హాని వుంది. ఈ సమస్యపై అవగాహనను బట్టేఈనాడు బడ సంఘటనలమైన ఈరెండు పార్టీల వైఖరి ఆధారపడి వుంది. నేడు దేశంలో జరుగుతున్న పరిణామాలపై రెండు భిన్న విన్యాసాలు దారితీస్తున్నాయి.

కాంగ్రెసులో ఈ నాడు ఏర్పడ్డ చీలిక వల్ల ప్రజాతంత్ర ఐక్య సంఘటనలు మరింత విశాల ప్రాతిపదిక సమకూర్చుకోవటానికీ, జాతీయ స్థాయికి దీనిని విస్తృత పరచటానికీ అవకాశాలు ఏర్పడ్డాయనీ భారత కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయపడింది రాష్ట్ర స్థాయిలోని సంఘటనలు సమర్థవంతంగా ఎదిచేసి ప్రజల మన్ననలను పొందటం ద్వారా తమ ప్రతిష్ట పెంచుకో గలిగితే ఇందుకెంతో సహాయపడుతుందని ఆలోచిస్తోంది.

ఐక్యసంఘటనలపట్ల హానికరమైన వైఖరి

ఈ పరిణామాలనే మార్క్సిస్టు పార్టీ నాయకత్వం మరోకవిధంగా అవగాహన చేసుకుంటోంది. కేంద్రంలో ఏర్పడ్డ చీలిక వల్ల కేంద్రం రాష్ట్రంలో తోడ్పాటు చేసుకునే అవకాశం తగ్గింది. గనుక రాష్ట్రాల్లో తమ పార్టీ అధిపత్యం కోసం ఐక్యసంఘటనలలో భాగస్వామ్య పార్టీలతో పర్షణ పద్ధతి పరవా లేదనే నిర్ణయానికి వచ్చింది శ్రీ గిరి రాష్ట్రపతిగా ఎన్నికైన వెంటనే కేరళలో శ్రీ సంబూదిపాడ్, పశ్చిమ బెంగాల్‌లోని శ్రీ ప్రమోద్ దాస్‌గుప్తా ఇద్దరూ బహిరంగసభల్లో ఇదే ధోరణితో ప్రసంగించారు. వారి ప్రవర్తన వరకే గూడా ఇందుకు అనుగుణ్యంగా వుంది.

ఐక్యసంఘటనలలో అగ్రగామి పాత్ర కార్యకర్తదాన్నిదేననీ, అలాంటి నాయకత్వానికి ఆర్హతగల కార్మికవర్గపార్టీ తమ పార్టీయేనని అవగాహనతో ఈ నాయకత్వాన్ని సాధించేందుకు మిగతా భాగస్వామ్య పార్టీలను బలహీనపరిచి తమ స్థానాన్ని మరింత బలపరుచుకోవాలని. అందుకుగాను ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకోవటం తగాదాలు పెట్టుకుని జూనీల వరకూ తీసుకువెళ్ళటం వీరి రాజకీయ ఎంతా క్రిందికి దిగింది. అందుకే శ్రీ సుందరయ్య నుండి అందరూ పర్చే ఎన్నికలలోనూ, అనంతరం నూతన రూపంలో ఐక్యసంఘటనలు రూపొందుతాయనే ప్రకటనలు చేస్తున్నారు. ఈ వ్యూహంలో తమకు స్వానంగా అడ్డువచ్చేది కమ్యూనిస్టుపార్టీ అనే అభిప్రాయంతో దాడి కేంద్రీకరణ దానిమీదనే చేస్తున్నారు.

ఐక్యసంఘటనలోని భాగస్వాములు కనీస కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు పరచటంద్వారా ఐక్యసంఘటన బలం పెరుగుతుందనీ, తద్వారా భాగస్వామ్య పార్టీలన్నీ బలపడగలవనీ. ఇది దేశభద్రతకు క్షేమమార్గంలో పెట్టేందుకు సహాయపడుతుందనీ భారత కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయం. అందువల్లనే భాగస్వామ్య పార్టీలు కార్యక్రమం అమలు జరపటంలో కేంద్రీకరిస్తూ ఆ విషయంలో తలెత్తే భేదాభిప్రాయాలను స్నేహపూర్వకమైన పరస్పర చర్చలద్వారా పరిష్కరించుకోవాలని ప్రతిపాదిస్తూ వచ్చింది.

కేరళ, బెంగాల్ రాష్ట్రాల్లో ఉభయపార్టీల ప్రవర్తనాపరళిపై ఈ రెండు దృక్పథాల ప్రభావం ఎలా పడిందీ మరొకవ్యాసంలో వివరిస్తాను.

కృష్ణాజిల్లా నందిగామ పరిషత్ హైస్కూలు విద్యార్థి శ్రీ పెదపూడి దాసు ప్రజాపతి రాష్ట్రపతి స్కౌట్ అవార్డు అందుకుంటున్నాడు.

75 వేల ఎకరాల్లో అగ్గితెగులు

నిజామాబాద్ జిల్లాలో

నిజామాబాద్, డిసెంబరు 4

నిజామాబాద్ జిల్లా బోధన్, బన్సువాడ తాలూకాలలో సుమారు 75 వేల ఎకరాలలోని వరిచేలకు "అగ్గితెగులు" వ్యాపించింది. ప్రభుత్వాధికారులు ఈ ప్రాంతం పర్యటించి తమ ఆందోళనను వెలిబుచ్చారు.

అగ్గితెగులనకు గురైన వరిచేలను రెవిన్యూ అధికారులు పరిశీలించి, ధాన్యం దూరంలోని ఎకరానికి 2 లేక 3 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చునని అంచనా వేశారు.

పైన చూసిన దిగుబడికి కూడా నోచుకోకుండా - పనిరూపా చేరి కందుకుండపోయిన పెద్ద దృష్టాంతాలు గలవు.

రైతులకు సంవత్సరాంతం భృతి పోవడమే గాక వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు

కాన, ఈ ప్రాంతంలో ప్రభుత్వం భూమి శిస్తు వసూలు చేసి రైతాంగాన్ని ఆదుకోవలసి వుంది.

రెట్టింపు కూలీ రేటు ఇవ్వాలి

నెల్లూరు సిరమిక్ వర్కర్సు యూనియన్ డిమాండ్

నెల్లూరు, డిసెంబరు 3

ప్రస్తుతం అమలులో వున్న పీస్ రేటు పద్ధతి రద్దుచేసి, ఇన్సెంటివులో వున్న రేటును రెట్టింపు రేటు కార్మికులకు ఇవ్వాలని, నెల్లూరు సిరమిక్ వర్కర్సు యూనియన్ జనరల్‌బాడీ సమావేశం కోరింది.

నెల్లూరు సిరమిక్ వర్కర్సు యూనియన్ జనరల్‌బాడీ సమావేశం నవంబరు 26 వ తారీఖున జరిగింది

సమావేశానికి 50 మంది కార్మికులు హాజరైనారు. యూనియన్ కార్యదర్శి శ్రీ రామకోటయ్య ప్రసంగిస్తూ కార్మికులకు ఓవర్ టైమ్ వేతనం ఇవ్వబడలేదనీ, చీటికీ మాటికీ కార్మికులను తొలగిస్తున్నారనీ, కార్మికుల మధ్య తారతమ్యాలు అమలు పరుస్తున్నారనీ, న్యాయమైన హక్కుల సాధనకు యూనియన్‌ను బలపరచం చేసుకోవాలని కోరారు.

ఆరోగ్యపరమైన సమస్యలపై ఆందోళనకు పూనుకోవాలని ఈ సమావేశంలో విన్నవించారు. కార్మికులు కోర్కెలిచ్చారు.

ప్యాక్టరీ అక్టు పూర్తిగా అమలు పర్చాలనీ, 1968 కి కార్మికులు కందుకి బోనస్ చెల్లించాలనీ, అక్రమంగా తొలగించిన కార్మికులను పనుల్లో పెట్టుకోవాలనీ, మేనేజ్‌మెంట్ కిస్తున్న రు. 600 తగ్గించివ్వాలనీ, కార్మికుల పద్ద బలవంతంగా సంతకాలు తీసుకోవడం మానాలని కార్మికులు కోరుతున్నారు.

కెండాలో కొయ్యతో పిర్మింతమైన ఒక పిర్మింగ్ హోం అగ్నికి గురి కావడంతో 60 మందికిపైగా వృద్ధులైన రోగులు మరణించారు.

ఏజెన్సీ ప్రాంత సర్వేసిబ్బందికి ప్రత్యేక వేతనాలకై డిమాండ్

భద్రాచలం, డిసెంబరు 3

భద్రాచలం, రాజమండ్రి, అరకువాలీ పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతాలలోని సర్వే సిబ్బందికి ప్రత్యేక వేతనం, అలవెన్సు, కనీస సౌకర్యాల మంజూరులో ప్రభుత్వం రిజర్వేషన్ పద్ధతి అవలంబిస్తున్నందున ఏజెన్సీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఎస్, డి వోల సంఘ కార్యవర్గం సమావేశం 30 వ తేదీన జరిగిన అత్యవసర సమావేశంలో ఆందోళన వ్యక్తం చేసింది.

1968 జూన్ 1 వ తేదీనుండి ప్రత్యేక వేతనం, అలవెన్సు చెల్లించాలనీ, సర్వే సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కలిగించాలనీ తీర్మానించారు. పార్వతీపురం తాలూకా ఏజెన్సీలో సర్వేకార్యక్రమం వాయిదా వేయవలసిందిగా కోరుతూ తీర్మానాలు చేశారు.

భద్రాచలం సమితికి ప్రథమ బహుమతి

కుటుంబనియంత్రణ కార్యక్రమ నిర్వహణలో

భద్రాచలం, డిసెంబరు 4

ఇటీవల హైదరాబాదులో జిల్లా ఆరోగ్యశాఖాధికారులు, మెడికల్ ఆఫీసర్లు, కుటుంబ నియంత్రణ అధికారుల సభ జరిగింది. ఈ సభ సందర్భంగా జరిగిన ప్రత్యేక ఉత్సవంలో భద్రాచలం పంచాయతీ సమితిలో అటవీ ప్రాంతంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం రాష్ట్రంలోకల్లా జయప్రదంగా నిర్వహించినందుకు ఆరోగ్య శాఖ మంత్రి జీడి బహూకరించారు.

భద్రాచలం డిప్టీ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ డి. కృష్ణమూర్తిని ఆరోగ్యశాఖ డైరెక్టరు డాక్టర్ బి. భాస్కరరావు అభినందించారు.

ఈ సందర్భంగా భద్రాచలం పంచాయతీ సమితికి 1966-67 సంవత్సరానికి ప్రథమ బహుమానం రెండు వేల రూపాయలు. 1967-68 సంవత్సరానికి ద్వితీయ బహుమతి రు. 250 లు యివ్వబడ్డాయి.

గించాలని తీర్మానించారు. పార్వతీపురం తాలూకా ఏజెన్సీలో సర్వేకార్యక్రమం వాయిదా వేయవలసిందిగా కోరుతూ తీర్మానాలు చేశారు.

1934-వ సంవత్సరములో అతని వయస్సు 34 సంవత్సరములు, అప్పుడు.....

అతడు సుఖకరమైన రిటైరుమెంటుకు జాగ్రత్తయిన మార్గము అవలంబించెను

అతడు అప్పుడే తీసుకు ప్రారంభించిన అతని జీవితములోకి అతని వృద్ధాప్యపు పూర్తియిన పక్షుకి కలిగి యుండెను. అనవసరమైన రాని ఖర్చుల తప్పకూడదనుకొని అతడు పొదుపు పథకమును కూర్చి యున్నవాడైనను, పిల్లల కవసరమైన విద్యనూ, కూడా కలుపుకొని అతడు మార్గమేమి—అతడు మరణించినా కుటుంబమునకు తగిన ఆదాయము లభించునట్లు ఆర్థిక రక్షణ లభించు విధానము ఏదైనా కలదా? ఇప్పుడే మీ మనస్సును దూరము కలిగియు వర్తమాన పరిస్థితులు! జీవిత బీమా రక్షణ పొందండి మీ బీమా ఏజెంటును యీ విషయమే అడగండి మీకు రక్షణ. సాధారణము ఇప్పు బీమా పథకాలు మీకు ఎన్నుకొనుటకు అతడు మంచిసమయములో మీకు సహాయము చేయును.

జీవిత బీమాను మించినది మరియేదియు లేదు

విశాలాంధ్ర
1969 డిసెంబరు 5 శుక్రవారం

పశ్చిమాసియా

నాలుగు అగ్రరాజ్యాల ప్రతినిధులు పశ్చిమాసియా సమస్యపై అయిదు నెలల తర్వాత తిరిగి సమావేశమైనారు.

1967 నవంబరున భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానాన్ని అమలు జరపటం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమని వీరు నలుగురు తిరిగి పునరుద్ఘాటించారు.

ఇందులో విశేషంలేదు. ఇలాంటి ఉద్ఘాటనలు గత రెండు సంవత్సరాలలో చాలా జరిగాయి. ఏమైనా కొత్తదనం ఉంటే ఒకే ఒక అంశంలో ఉంది. "భద్రతాసంఘం తీర్మానాన్ని అమలు జరుపుట కవసరమైన నిర్దిష్టచర్యలు తీసుకోటానికి" నలుగురు అగ్రరాజ్యాల ప్రతినిధులు సంసిద్ధత వెలిబుచ్చారనేదే ఈ అంశం.

భద్రతా సంఘ తీర్మానం రెండు సంవత్సరాలుగా అమలు జరగక పోవడానికి ఇజేల్ దురాక్రమణ ధోరణిని అమెరికా బలపరుస్తూ ఉండటమే కారణం.

ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజేల్ వైదొలగాలనేది భద్రతా సంఘ తీర్మానం. అమెరికా ప్రతినిధి ఈ తీర్మానం పైన సంతకం చేస్తాడు, మరొకవైపున, ఈతీర్మానాన్ని ఉల్లంఘించడానికి అవసరమైన మద్దతునంతా ఇజాయిల్ ప్రభుత్వానికి అమెరికా కలిగిస్తూ ఉంటుంది.

అమెరికా అవలంబిస్తున్న ఈ రెండు నాల్కల ధోరణి ఈ సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభనకు కారణం.

నిన్నగాక మొన్న అమెరికా ప్రభుత్వం తనకు తానై ఒక ప్రతిపాదన చేసింది. ఆ ప్రతిపాదన ప్రకారం జోర్డాన్‌లోని కొన్ని ప్రాంతాలనుండి ఇజాయిల్ సేనలు వైదొలగాలి. ఈజిప్టుకు చెందిన సినాయ్ ప్రాంతంనుండి వైదొలగాలనే ప్రస్తావనమాత్రం లేదు. ఈజిప్టు,జోర్డాన్‌ల మధ్యవిభేదాలు కల్పించటానికి ఉద్దేశితమైన ఈ మోసపు పథకాన్ని జోర్డాన్ నిరాకరించడంతో అమెరికాకు శృంగ భంగమైంది.

ఇక ముందైనా అమెరికా ఇట్టి మిత్రభేదాన్ని విడనాడి చిత్తశుద్ధితో, భద్రతాసంఘ తీర్మానం అమలుకు తోడ్పడితేనే పశ్చిమాసియా సమస్య పరిష్కారమౌతుంది. అలాగాక ఇజాయిల్‌ను చాటుమాటుగా రెచ్చగొట్టే వైఖరి అవలంబించినంత కాలం, పశ్చిమాసియాలో రావణాసురకాష్ఠం రగులుతూనే ఉంటుంది.

సి.బి.గుప్తా ప్రభుత్వ పతనానికై చర్యలు

ప్రతిపక్షాలకు శ్రీ చరణ్‌సింగ్ ఆహ్వానం

లక్నో, డిసెంబరు

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ సి. బి. గుప్తా నాయకత్వానగల మైనారిటీ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు తీసుకొనదగు చర్యలను గురించి చర్చించేనిమిత్తం భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షులు శ్రీ చరణ్‌సింగ్, శ్రీ కమలాపతి త్రిపాఠి నాయకత్వానగల కాంగ్రెసు వర్గంతోసహా రాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్షాల నన్నిటిని నేడు ఆహ్వానించారు.

శ్రీ గుప్తా ప్రభుత్వం మైనారిటీలోవున్నదని విరూపించటానికి, వెంటనే శాసనసభను సమావేశ పరచవలసిన అవసరాన్నిగురించి రాష్ట్ర గవర్నర్‌ను సంతృప్తిపరచేనిమిత్తం అవసరమైతే ప్రతిపక్షపార్టీల శాసనసభ్యుల సమావేశాన్ని ఏర్పాటుచేయటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

యస్. యస్. పి. లో చీలిక

శ్రీ సి. బి. గుప్తా నాయకత్వాన గల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరచే విషయంపై ఉత్తరప్రదేశ్ యస్. యస్. పి. నాయకత్వంలో చీలిక కొనసాగుతున్నది.

శ్రీ గుప్తాను బలపరుస్తున్న శ్రీ శాంతి ప్రసన్నశర్మ యస్. యస్. పి. నాయకులతో తిరిగి నేడు చర్చలు జరిపారు. చర్చల అనంతరం వ్రతికా విలేకరులతో మాట్లాడుతూ చర్చలు సంతృప్తికరంగా జరిగాయని ఆయన అన్నారు.

చిన్న కమతాలపై పన్నును రద్దుచేస్తూ వెంటనే ఆర్డినెన్సును జారీ చేయకపోయినట్లయితే శ్రీ గుప్తా ప్రభుత్వాన్ని బలపరచబోమని రాష్ట్ర యస్. యస్. పి. చైర్మన్ శ్రీ ఉగ్రసేన్ తెలియజేశారు.

ప్రధాన మంత్రిని బలపరుస్తున్న శ్రీ తత్వ్రజ శర్మను శ్రీ సేన్ కలుసుకున్నారు. శ్రీగుప్తాప్రభుత్వం కొనసాగటాన్ని యస్.యస్.పి ఎంతమాత్రం సహించదని ఆయన తెలియచేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ గుప్తా నాయకత్వాన గల కాంగ్రెస్‌తో కలసి తమ పార్టీ మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయదని రాష్ట్ర శాసనసభ సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ అనంతరామ్ శాస్త్రాల్ నేడు వ్రతికా విలేకరులకు తెలియజేశారు.

శ్రీ గుప్తా మంత్రివర్గాన్ని బలపరిచే ప్రశ్నే లేదని ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న కలకత్తాలో చేసిన ప్రకటనను పార్లమెంటులోని 8 మంది సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు నేడు ఆమోదించారు. వీరిలో శ్రీ యస్. యం జోషి వున్నారు.

ఢిల్లీలో వారు నేడొక ప్రకటనచేస్తూ ఇతర పార్టీలను బలపరచే విషయాన్ని గురించి త్వరలో జరుగనున్న ఎస్. ఎస్. పి. ప్రత్యేకసమావేశంలో నిర్ణయించటం జరుగుతుందని తెలియజేశారు.

శ్రీ రామ్‌ప్రకాశ్ ప్రకటన

శ్రీ సి. బి. గుప్తా ప్రభుత్వాన్ని బలపరచే విషయంపై తమ పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని రాష్ట్ర జనసంఘ్ పార్లమెంటరీ బోర్డు కన్వీనర్ శ్రీ రామ్‌ప్రకాశ్ నేడు లక్నోలో తెలియజేశారు.

గవర్నరుతో చర్చలకు శ్రీ త్రిపాఠీ నిర్ణయం

శ్రీ సి. బి. గుప్తా మైనారిటీ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు వెంటనే శాసన సభా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసే నిమిత్తం యు. పి. ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు శ్రీ త్రిపాఠి రేపు గవర్నర్‌ను కలుసుకొంటారు.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని గురించి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి వివరించే నిమిత్తం అయన రేపు రాత్రి ఢిల్లీ వెళ్ళనున్నారు.

ఈ విషయాన్ని ప్రకటిస్తూ రాష్ట్ర శాసన సభలో మెజారిటీ కాంగ్రెస్ సభ్యులు తన ఎజెండా వున్నారని శ్రీ త్రిపాఠి వ్రతికా విలేకరులకు తెలియజేశారు.

తెనాలి నూర్‌బాష్ సంఘ సమావేశం

తెనాలి, నవంబరు 3

గుంటూరుజిల్లా తెనాలి పట్టణ నూర్‌భాష్ సంఘ సమావేశం నవంబరు 27 వ తేదీన పట్టణ సంఘ ఉపాధ్యక్షుని అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర సంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. దావ కుట్టీర పరిశ్రమలు, బంజరు భూములు, తదితర విషయాలపై మాట్లాడారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానం వివరణ-3

వామపక్ష ప్రజాతంత్రశక్తుల సమైక్యతకు గొడ్డలి పెట్టుగా ఉన్న మార్క్సిస్టుపార్టీ వైఖరి

జాతీయసమితి చర్చల్లో ప్రాధాన్యత వహించిన మరొక ముఖ్యవిషయం మార్క్సిస్టుపార్టీ పాత్ర. దీనికి రెండు ప్రధాన కారణాలున్నాయి. మార్క్సిస్టు పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, ఆ పార్టీ వెనకవున్న జనసామాన్యం మొత్తం మొదటినుండి భారత కమ్యూనిస్టుపార్టీలోవుండి, అనేకపోరాటాల్లో పాత్రవహించిన వాడు కావటం. వీరిది ప్రజాస్వీకమూ, వారికి ప్రతినిర్మాణం వహించే శక్తులుకావటం ఒకటి రెండవ విషయం మార్క్సిస్టుపార్టీ దేశవ్యాపితంగాలేకపోయినా వామపక్ష ప్రజాతంత్ర ఐక్యసంఘటన ప్రభుత్వాలేర్పడ్డ కేరళ, బెంగాల్ రాష్ట్రాల్లో బలమైన పార్టీ కావటం, ఆ రాష్ట్రాల్లో జరిగే పరిణామాలు దేశంలో జరిగే పరిణామాలపై బాలప్రభావం కలిగివుంటాయి. జాతీయస్థాయిలో ప్రజాతంత్ర ఐక్యసంఘటనను సాధించటంలో ఈ రాష్ట్రాల పరిస్థితుల పోకడ చాలా ప్రభావం కలిగివుంటుంది. ఐక్యసంఘటన ప్రభుత్వాలు తమ ప్రతిష్ఠను ఇనుమడింప జేసుకోవటం ద్వారానూ, దేశంలోని ప్రజాతంత్రశక్తులను ఉత్తేజపరచటం ద్వారానూ విప్లవకర పాత్ర వహించవచ్చు. అప్రతిష్ఠాకరంగా వ్యవహరించినా, ప్రజాతంత్ర శక్తులను నిస్పృహ కలిగేలా వ్యవహరించినా దేశ పరిణామాలపై చెడుప్రభావం కూడా కలుగుతుంది.

ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని మార్క్సిస్టు పార్టీ పాత్రను గురించి చర్చ అనంతరం ఒక వైఖరి తీసుకోవటం జరిగింది.

ఉన్నగోడు చెడగొట్టే వైఖరి

"మార్క్సిస్టుపార్టీ అనుసరించే వ్యతిరేకార్థక, అతివాద వైఖరివల్ల ఐక్యసంఘటన మరింత సంక్లిష్టతం చేసి అభివృద్ధి విస్తరింప జేయవలసిన సమయంలో ఉన్న ఐక్యసంఘటనలనే విచ్ఛిన్నంచేసే స్థితికి వారు దిగజారుతున్నారు.

"మార్క్సిస్టుపార్టీ నాయకత్వం యొక్క అత్యంత విచ్ఛిన్నకర, అవకాశవాద విధానంకూడా ఆ పార్టీ సభ్య సామాన్యానికీ, అనుయాయులకూ అంతకంతకూ విస్పష్టంగా తెలిసివస్తున్నది.

"మార్క్సిస్టుపార్టీ నాయకత్వంయొక్క అతివాద విచ్ఛిన్నకర విధానాలను, ప్రత్యేకించి పశ్చిమ బెంగాల్, కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వాలయెడల వారి వైఖరికి వ్యతిరేకంగా తీవ్రమైన సిద్ధాంత రాజకీయ పోరాటాన్ని సాగించటం ప్రత్యేకంగా ఈ నూతన పరిస్థితుల్లో వామపక్ష ప్రజాతంత్ర ఐక్యసంఘటనా నిర్మాణ కర్తవ్యంలో విదలీయరాని భాగంగా వుంటుంది.

"దీనితోపాటు సమిష్టి ప్రజాతంత్ర ఉద్యమాన్ని బలోపేతం చేయటానికి, విస్తృత పరచటానికి భారత కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు పార్టీతో కలిసి సమిష్టి కార్యాచరణకొరకు కృషిచేస్తోంది. ఈ సందర్భంలో మార్క్సిస్టుపార్టీ సిండికేట్‌కు వ్యతిరేకంగా తీసుకున్న దృక్పథాన్ని, త్రిపక్ష సంఘటనకు వ్యతిరేకంగా ఇందిరా గాంధీ ప్రభుత్వాన్ని బలపరచాలని తీసుకున్న దృక్పథాన్ని కమ్యూనిస్టు పార్టీ హర్షిస్తోంది."

మార్క్సిస్టు పార్టీ విచ్ఛిన్నకర విధానాలపై సిద్ధాంత రాజకీయ పోరాటమూ, ఐక్య కార్యాచరణ కొరకు కృషి — ఈ రెండూ సరస్సరం పొసగని విషయాలేమీ గాదు. విచ్ఛిన్నకర విధానాలు వ్యతిరేకించడంతో

> కాంగ్రెస్ చీలికతో దేశంలో మహత్తర రాజకీయ పరిణామాలకు అవకాశం ఏర్పడింది. ఈ సమయంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు మరింత సమైక్యంగా నిలిచి మితవాద శక్తులను ఎదుర్కొని పోరాడాలి. కాని మార్క్సిస్టు పార్టీ అవలంబిస్తున్న వైఖరి ఏమిటి? న్యూఢిల్లీలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానాన్ని వివరిస్తూ శ్రీ శ్రీకృష్ణ వ్రాసిన వ్యాసం మూడవ భాగం చదవండి.

అరికట్టకుండా ఐక్యకార్యాచరణ పటిష్టవంతమైనదిగానూ, అత్యధిక సంఖ్యాకులైన ప్రజానీకాన్ని సమీకరించేదిగానూ వుండదు. ఐక్య కార్యాచరణ అనుభవంలో విచ్ఛిన్నకర వైఖరిని గుర్తించి చేసేందుకూ, పరస్పర దురభిప్రాయాలు తొలగించేందుకూ తోడ్పడుతుంది.

నిత్యం ఉద్యమంలో ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధం లేకుండా విడివాద సూత్రాలతోనూ, తర్క వితర్కాలవల్ల కించిత్తు ప్రయోజనం వుండదు. అనుభవం కొన్ని వాస్తవాలను చూపెడుతున్నా

> శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ

కళ్ళుమూసుకుని పాలుతాగుతున్న పిల్లిలాగా ఆత్మవంచన చేసుకోవటంకన్నా హానికరమనుంది లేదు.

దీనికితోడు వాదనలో వసలేనప్పుడు దూషణలు తోరై నోటికివచ్చిన పదజాలాన్ని వాడటంగూడా వివాదగ్రస్త సమస్యలపై సక్రమ అవగాహనకు సహాయపడదు.

సూటిగా విషయాలు దర్శించు కోవటంవల్ల ఉపయోగముంటుంది.

పాండిత్యప్రకర్షవల్ల ఫలితంఏమిటి?

ఈ మధ్యకాలంలో మార్క్సిస్టుపార్టీ అగ్రనాయకుల్లో ఒకరు శ్రీ బసవపున్నయ్య పేజీలకు పేజీలు అదేపనిగా వ్యాసాలు వ్రాస్తున్నారు. పాండిత్య ప్రకర్షకు తన్న నేడు మనముందున్న ముఖ్య సమస్యలను అవగాహన చేసుకునేందుకు సహాయపడవు. ఆయన వ్రాసిన వాటిపైన ఆయనకే నమ్మకం వుంటుందని నేను అనుకోను. అది అలా వుంచుదాం.

ముందుగా మార్క్సిస్టుపార్టీ సిద్ధాంతవేత్తలు ఒక విషయంలో తమ అభిప్రాయం నిర్ధారణ చేసుకుంటే కొంతలో కొంతైనా దారిలో పడతారు.

పార్టీని చీల్చటానికి ప్రయత్నం ప్రారంభించింది మొదలు, చీల్చినతరువాత, ఈనాటివరకూ తాము అనుసరిస్తూవచ్చిన రాజకీయ విధానంలోనూ, సిద్ధాంత అవగాహనలోనూ ఏమీ మార్చుకోనవసరం లేకుండానే ఈనాడు అవరణకు సంబంధించిన సమస్యలపై ప్రస్తుతం తాము అనుసరిస్తున్న వైఖరికి వచ్చారా?

ఈ విషయం ఎందుకు అడగవలసి వచ్చిందంటే శ్రీ బసవపున్నయ్య వ్యాసాల్లో కమ్యూనిస్టుపార్టీ తన మహాసభల్లోనూ, సమావేశాల్లోనూ అత్మవిపర్యాస చేసుకున్న భాగాలను చాలా ఉదహరించాడు.

మొదటి విషయం బసవపున్నయ్యగారి పరిశోధనతో నిమిత్తం లేకుండానే భారత కమ్యూనిస్టుపార్టి తనకు తానుగా చేసుకున్న విమర్శ అది. ఆ విమర్శ దేశంలో యావన్మంది ముందూ పెట్టింది. ఆ విధాయిక్షీ, సాహసం కమ్యూనిస్టు పార్టీకి వుంది. తానేదో లోగుట్టు బయటికి లాగిన తీరుత చేసేది లేదు ఈ విషయంలో ఆయన తెలివి లేబలూ, శ్రమా వృథా కాకుండానే చేశాం.

అయితే ఆయా సమయాల్లో పార్టీ చేపట్టిన సక్రమ రాజకీయ వంధాను అమలుపరచటంలో కొన్ని సందర్భాల్లో జరిగిన లోపాలను పరిశీలించి దానినుండి గుణపాఠాలు తీసుకున్నాం. ఇది పార్టీ తన పాత్ర రాజకీయంగా సమర్థవంతంగా నిర్వహించటంలో సహాయపడింది.

ఆత్మవిమర్శలేని అతిశయ ధోరణి

కాని, అతి ప్రధాన సమస్యల్లో ఏ ఒక్క సమస్యలోనైనా, ఒక్కసారైనా, మార్క్సిస్టు నాయకులు తమకు తాముగా అనుభవమనే ఆద్దంలో తమ పార్టీ తీరు తెన్నులు చూడుకున్నారా? ఇరవయ్ల విషయంలో నలుగురు వెతికేస్తున్నారు స్వవిషయంలో కనీసం కంతలైనా కనిపించక పోవటానికి కారణమేమై ఉండాలి!

ఈ ఆత్మ పరిశీలన లేకపోవటంవల్లనే వారి రాజకీయ ధోరణులు కాంగ్రెసుకు కొత్తదిన కొత్తే ప్రజాతంత్ర ఉద్యమపురోభివృద్ధికి ప్రమాదాలు తెచ్చిపెడుతున్నాయి.

1952 నుండి పార్టీ క్రమశిక్షణను దాహోటంగా దిక్కరించి ప్రత్యేక మార్గాన వ్యవహరిస్తూనే వేరే వ్రతికలు నడుపుతున్న రోజుల్లో సిద్ధాంత విషయాలపైనైనా వైఖరిమీద మార్క్సిస్టుపార్టి నాయకుల అభిప్రాయాలేమిటి?

ఈనాటి అభిప్రాయంకూడా అదేనా?

భారతదేశ పరిస్థితులపైనైనా అంచనానుగురించి ఆనాడు వీరి అభిప్రాయమేమిటి?

ఈనాడుగూడా అదే అభిప్రాయమా?

కాంగ్రెసు అగ్రనాయకత్వంలో కీలక సమస్యలపై విభేదాలు వచ్చి విశకన సాధ్యమనే విషయం ఏనాడైనా అంగీకరించారా?

ఆ విభజనగూడా అందులోని పచ్చి అభివృద్ధివిరోధకులే మైనారిటీగాతేలి ప్రతిపక్ష స్థానంలోకి పోవలసి వస్తుందనీ వీరికీ, బయటనున్న యితర అభివృద్ధివిరోధక శక్తులూ వ్యతిరేకంగా అధికార కాంగ్రెసూ వారి ప్రభుత్వాన్నీ బలపరచవలసి వస్తుందని అనుకున్నారా?

అలాంటి అభిప్రాయాలు వ్యక్తంచేసిన వారిమీద మార్క్సిస్టుపార్టీ నాయకుల దాడిగాని, చౌకబారు ప్రచారంగాని ఈనాటికీ సాగుతుంటే వుండరాదు.

మార్క్సిస్టుపార్టీ కార్యక్రమంలో భారతదేశంలో అధికారంలోవున్న వర్గాలు బడా బూర్జువా నాయకత్వాన దాస్యపూర్వక భూస్వామ్య వర్గాలని చెప్పారు. ఆ బడా

మిగతా 3 వ పేజీలో

వియత్నాంలో 3 లక్షల మందిపౌరులహత్య

సెనేటర్ కెన్నడీ వెల్లడి

వాషింగ్టన్, డిసెంబర్ 3

వియత్నాం యుద్ధంలో 3 లక్షలమంది దక్షిణ వియత్నాంపౌరులు మరణించారని, వీరిలో ఎక్కువమందిని తమ సైనికులే చంపేశారని అమెరికన్ సెనేటర్ ఎడ్వర్డుకెన్నడీ నిన్న యిక్కడ వెల్లడించారు.

మలాయ్ గ్రామంలోని పసుపుపిల్లల్ని, స్త్రీలను పిల్లల్ని అమెరికా సైనికులు దారుణంగా హత్యచేసిన బెట్టుకొనడాన్నిబట్టిచూస్తే, యుద్ధంలో పౌరులు కూడా ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని తెలుస్తోందన్నారు.

మలాయ్ సంఘటనకు నేను ఎంతో విచారిస్తున్నాను అని సెనేటర్ కెన్నడీ వ్రతికా విలేకర్లతో పేర్కొన్నారు.

1965 నుంచి ఇంతవరకు దాదాపు పది లక్షలమంది యుద్ధ దర్యలకు గురయ్యారని, వారిలో మూడు లక్షలమందిని అమెరికా సైనికులే చంపారని తెలియచేశాడు.

గత ఫిబ్రవరిలో హ్యూ అనే నగరం ఉత్తర వియత్నాం, వియత్కాంగ్ సైన్యాల అధీనంలో వున్నప్పుడు 3 వేల మృతదేహాలు అక్కడ కనుగొనబడ్డాయని పేర్కొన్నాడు.

యుద్ధం నిలుపుదల చేయడానికి దర్యలు జరుపుతానన్న ప్రెసిడెంట్ నిక్సన్ విధానాలను అమెరికా సెనేట్ సభ్యుడు తమ అభినందనలు తెలియజేశాడు.

ఇద్దరు నక్సలైట్లు అరెస్టు

వరంగల్ జిల్లాలో

హైదరాబాద్, డిసెంబర్ 3

వరంగల్‌జిల్లా వెంకటేశ్వరపల్లి గ్రామ ప్రాంతంలోని అడవులలో గత్యాతి ఇద్దరు నక్సలైట్లను పోలీసులు అరెస్టు చేశారు.

ఆడవిలో గంజాయి దర్యలు కొనసాగిస్తున్న పోలీసులుఇద్దరునక్సలైట్లను పట్టుకున్నారని పోలీసుల కథనం.

వారిదగ్గరనుంచి పోలీసులు రెండు తుపాకులు స్వాధీనం చేసుకున్నారు.

అసెంబ్లీ శీతాకాల సమావేశం

శ్రీ వావిలాల డిమాండ్

హైదరాబాద్, డిసెంబరు 3

బడ్జెట్ సమావేశానికి ముందుగానే శీతాకాల సమావేశం జరపాలని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రిని కాసన సభ స్పీకర్‌ను డిమాండ్ చేశారు.

ఉత్తర ప్రణాళిక, ఇంజర్ల పంపిణీలో ఎదురవుతున్న లోపాలు, భూ సంస్కరణ సమస్యలను ముందుగా చర్చించాలని వావిలాల విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామిక భద్రతా దళాల హెచ్చింపుకు 4 పరిశ్రమల విజ్ఞప్తి

రాజ్యసభలో హోంమంత్రి వెల్లడి

న్యూఢిల్లి, డిసెంబరు 3

కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలను పెంపుచేయవలసిందిగా నాలుగు ప్రభుత్వరంగ పరిశ్రమలు కోరాయని, రెండు యూనిట్లలో ఇప్పటికే దళాలను పెంచటం జరిగిందని నేడు రాజ్యసభలో హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ అన్నారు.

దుర్గాపూర్‌లో భద్రతాదళాలనుపుంచేందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంకొన్ని అభ్యంతరాలు చెప్పింది. అయితే కొన్ని సర్దుబాట్ల తరువాత దళాలను పుంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ చవాన్ అన్నారు.

"సర్దుబాట్లు" ఏమిటో తెలియ చేయవలసిందిగా శ్రీ భూపేష్ గుప్తా, సి. డి. పాండే, ఎ. డి. మణీలు కోరారు. వరలో "సర్దుబాట్లు" ఏమిటో తెలియ చేయకపోతే తప్పుడు అవగాహన ఏర్పడవచ్చునని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

భద్రతాదళాలనుపుంచేందుకు శ్రీ చవాన్‌కు అభ్యంతరంచెప్పినప్పటికీ, దుర్గాపూర్‌లో ఇబ్బందులను చూచిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని అన్నాడు. కాపలా సిబ్బందికూడా భద్రతాదళంలో చేర్చుకునేందుకు అంగీకరించటం జరిగిందని యిదే సర్దుబాటు అని శ్రీ చవాన్ అన్నాడు.

రహస్య అవగాహనకాని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వ వత్తిడికి లొంగిపోవడమనే సమస్యకాని యిందులో లేదని హోంమంత్రి అన్నారు.

వాటాదార్లందరికీ చెరకు సప్లయికి అనుమతియివ్వాలి

పాలకొల్లు చక్కెర మిల్లు విషయమై జిల్లా రైతుసంఘ కార్యదర్శి డిమాండ్

తణుకు, డిసెంబరు 3

పాలకొల్లు సహకార చక్కెరమిల్లుకు చెరకు అందజేయుటలో గత 5 సంవత్సరాల నుండి సప్లయిని దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీలో షేరుదార్లందరినీ జోనవారియాలో నున్నట్లు పరిగణించాలని పశ్చిమగోదావరి జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ మద్దాల వెంకటస్వామి ఒక ప్రకటనలో కోరారు.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది:

ఫ్యాక్టరీ ఏరియాలో సరిపడునంత చెరకు లేని రోజుల్లో నాన్‌జోన్ ఏరియా రైతాంగం సప్లయి చేయుటవలనని ఫ్యాక్టరీ నడవించి లేనియెడల కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టిన ఫ్యాక్టరీ మూలపడివుండేది. ముఖ్యంగా ఒరిస్సాలో మహిళాభ్యుదయంకోసం కృషి చేస్తున్నారు. ఈమె 1948 లో కాంగ్రెస్ పార్టీలో ప్రవేశించారు. 1962 లో రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నుకోబడ్డారు. 1966 నుండి శ్రీమతి ఇందిరాగాంధీ మంత్రివర్గంలో సభ్యురాలుగా ఉన్నారు. ప్రస్తుతం ఈమె ఆణుశక్తి, ప్రణాళికా శాఖల డిప్యూటీ మంత్రిగా పనిచేస్తున్నారు.

శ్రీమతి శతపథి కాంగ్రెస్ పార్టీలో ప్రవేశించినాటినుండి ఆ పార్టీలోని మితవాద శక్తుల అభివృద్ధి నిరోధక విధానాలకువ్యతిరేకంగా పోరాడుతూ వున్నారు. ఇటీవలనే కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నుకోబడ్డారు. ఈ సంఘటన ఆ పార్టీలోని మితవాద శక్తులకు గుండె దడ కలిగించింది.

శ్రీమతి శతపథి మంత్రిగా ఉన్నా ఆమె కుటుంబ సభ్యులు నేటికీ స్వస్థలంలో పూర్తిస్థాయిలోనే నివసిస్తున్నారు.

ఈమె పార్లమెంటు సభ్యురాలుగా వున్న రోజుల్లో స్వయంగా వంట చేసుకొనేవారు; దుస్తులను ఉతుక్కొనేవారు.

శ్రీమతి నందినీ శతపథి వయస్సు 38 సంవత్సరాలు మాత్రమే.

— దేవ్

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన వున్న కాంగ్రెస్‌పార్టీలోని మితవాదనాయకుల అభివృద్ధివిరోధక విధానాలకు వ్యతిరేకంగా ఆ పార్టీలో పోరాటం జరుపుతున్న అతివాద యువనాయకుల్లో శ్రీమతి నందినీ శతపథి ముఖ్యులు.

శ్రీమతి శతపథి ఉన్నత విద్యావంతురాలు. అతి నిరాడంబరురాలు. మాజీ కమ్యూనిస్టు. సోషలిస్టు సిద్ధాంతాలపట్ల దృఢవిశ్వాసంగల రాజకీయవేత్త.

శ్రీమతి శతపథి కటక్‌లో జన్మించారు. ఈమె తండ్రి ప్రముఖ ఒరియా గ్రంథకర్త, విఖ్యాత విప్లవ నాయకులు, ఒరిస్సా రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నిర్మాతల్లో ఒకరైన శ్రీ భగవతీచరణ్ పాణిగ్రాహి తమే మేనమామ. ప్రగతి భావాలుగల కుటుంబంలో జన్మించిన శ్రీమతి శతపథి యువక ప్రాయంలోనే సోషలిస్టు సిద్ధాంతాలవైపు ఆకర్షింపబడ్డారు. విద్యార్థిఉద్యమంలో పనిచేస్తున్న కాలంలోనే తన 17 వ ఏట కమ్యూనిస్టుపార్టీలో ప్రవేశించారు. అటు తరువాత కొన్ని విభేదాల కారణంగా 1950 లో పార్టీనుండి నిష్క్రమించారు.

శ్రీమతి శతపథి యం. ఎ. పట్టభద్రురాలైనప్పటికీ, దారిద్ర్యంతో బాధపడుతూ కూడా ఉద్యోగంకోసం అన్వేషించక తన భర్త శ్రీ దేవేంద్రశతపథితో కూడి పెక్కు సంవత్సరాలు శ్రామిక ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేశారు. శ్రీదేవేంద్రశతపథి కూడా మాజీ కమ్యూనిస్టే. ప్రస్తుతం యీయన ఒరిస్సారాష్ట్ర సర్వోదయ ఉద్యమంలో పని చేస్తున్నారు

శ్రీమతి శతపథి దీర్ఘకాలంగా బెల్లం ఖరీదు హెచ్చుగావున్న రోజుల్లో 1966 - 67, 67 - 68 లో జోన్ ఏరియా కంటే నాన్‌జోన్ ఏరియా రైతాంగం రెట్టింపు చెరకు సప్లయి చేశారు.

అయితే ఈ సంవత్సరం 1,30,000 టన్నులు మాత్రం అవసరమని ఫ్యాక్టరీ ప్రకటించింది 3465 మంది రైతులు 3,02,062 టన్నులు చెరకు సప్లయి చేస్తామని అన్నారు. ఇందులో జోన్‌లో వున్న రైతాంగం. 1,02,720 టన్నులు నాన్‌జోన్ ఏరియాలో 1 11 960 టన్నులు సప్లయి చేస్తామన్నారు.

కాని, షుగర్‌కేన్ కమీషనర్ అర్థపు ప్రకారం జోన్‌లో వున్న రిజిస్టర్డు చెరకు సప్లయిదారు నుండి వచ్చిన "అపర్జ"ను మాత్రం తీసుకోవాలి. ఇంకా అవసరమైతే జోన్‌లో వున్న రైతుల నుండే చెరకు తీసుకోవాలి.

నాన్ జోన్ ఏరియాలోని రైతాంగం ఫ్యాక్టరీలో షేర్లు కలిగివున్నప్పటికీ ఫ్యాక్టరికి చెరకు తోలే అవకాశం లేకుండా పోయింది.

షుగర్ కేన్ మంచి చెడ్డల్ని దృష్టిలో పెట్టుకున్నా జోన్ ఏరియాలో చెరకు రికవరీ 9 శాతం యితే నాన్‌జోన్ ఏరియాలో 9 5 శాతం నుండి 10 శాతం వరకు వుంటుందని మేనేజింగ్ డైరెక్టర్ రిపోర్టు తెలుపుతోంది.

గత అయిదు సంవత్సరాలసప్లయి దృష్టిలో పెట్టుకొన్నా, జోన్ ఏరియా రైతాంగం నుండి 49,964 టన్నులు నాన్‌జోన్ ఏరియా రైతాంగం నుండి 40,018 టన్నులు 1968-69 లో సప్లయి చేసినవారిని దృష్టిలో పెట్టుకొని 29,070 టన్నులు క్రొత్తవారి నుండి 10,948 టన్నులు మొత్తం 1 30,000 టన్నులు తీసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్ సూచనలైనా అమలుపర్చారి

ఈ సంవత్సరం 1 30,000 టన్నులు మాత్రమేగాక 2,13 542 టన్నులు అవసరం అందరికీ అనుకూలంగా వుంటుంది.

తుఫాన్‌వలన రైతాంగం బాగా నష్టపడి వుంది. ఈ సరికి నాన్‌జోన్ పేరుతో చెరకు తీసుకోవటం ఆపితే - ఆప్రాంత రైతాంగం నష్టములు పెరిగిపోవటం భాయం.

కాన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో కలుగచేసుకోవాల్సినదిగా కోరుతున్నాను.

అఖిల భారత చేతకళా 15 వ వార్షికోత్సవాలను ఎర్రకోట శాఖ ఎంపోరియం ప్రభుత్వ కార్యదర్శి శ్రీ సయ్యద్ అబిదూస్సేన్ యిటీవల ప్రారంభించారు.

ఉరుములు-మెరుములు

"ప్రజాయిబ్బందుల విచారణ కమిటీ - ప్రతిపక్ష కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చేస్తాట. —వార్త

కొత్తవైష్ణవులకు వంగనామాలు నిక్కువ!

* * *

"కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీజగజీవన్‌రామ్ తన పదవీకాలంలో ప్రభుత్వ ప్రయోజనాలకు గాక, ప్రజా ప్రయోజనాలకు కృషి చేయగలరని ఆశిస్తున్నాను."

—శ్రీ రామ్ సుభాగ్‌సింగ్.

తమ

రాజ్యాంగ సవరణ లేకుండానే భూసంస్కరణల అమలు

లోక్‌సభలో మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, డిసెంబరు 4

భూ సంస్కరణలు అమలు పరచడానికి ప్రస్తుతం వున్న చట్టాలు చాలునని, యింకేమైనా రాజ్యాంగాన్ని సవరించ వలసిన అవసరంలేదని కేంద్ర ప్రభుత్వం వల్లనే బెంగాల్ ప్రభుత్వానికి తెలియచేసినందని ఆహారశాఖ సహమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్‌సభలో చెప్పారు.

రాజ్యాంగాన్ని సవరించవలసిందిగా బెంగాల్ బస్తీసంఘటన ప్రభుత్వంగాని, తక్కిన మంత్రులుగానీ కేంద్రాన్ని అడగారా అని శ్రీ సమర్‌గుహ ప్రశ్నించారు.

భూసంస్కరణలు వేగవంతం అమలు పరచడంలో వున్న కొన్ని చట్టపరమైన, రాజ్యాంగ పరమైన యిబ్బందులున్నాయని బెంగాల్ ప్రభుత్వం ప్రస్తావించిందని అన్నారు.

"భూగరిష్ట పరిమితికి సంబంధించి ఎక్కువ బెంగాల్ చట్టాలలోని విధి నిబంధనలు, ఒక కుటుంబానికున్న మొత్తం భూమికి వర్తింప చేయడానికి వీలుగావాటిని సవరించవచ్చునా?

గుజరాత్‌లోని కాంతిలాల్ మజూందారు తేను విషయంలో సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు దృష్ట్యా భూస్వామిని తొలగించే నాటికున్న మార్కెట్ విలువ, లేదా భూమి దరువు సమానమైన మొత్తం చెల్లించడంద్వారా, నష్ట పరిహారం యివ్వడం ద్వారానే లేక నష్టపరిహారం యివ్వడానికి సంబంధించి కొన్ని సూత్రాలు రచించి చేయడం ద్వారానే నిర్బంధంగా మిగులు వున్న భూమిని స్వాధీనం చేసుకోవడానికి, లేదా వదలివేయడానికి ప్రభుత్వం శాసనాలు చేయవచ్చునా?

భూసంస్కరణలు అమలులో జాప్యం చేయకుండా, 228సిబంధనను వినియోగించుకోకుండా నిరాకరించడానికి కొన్ని ఎద్దుతులు రూపొందించవచ్చునా అన్నవి యీ అంశాలని అయన చెప్పారు.

ఈ మూడు అంశాలను న్యాయశాఖ పరిశీలించిందనీ, తన అభిప్రాయాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేసిందని శ్రీషిండే అన్నారు.

భూ కమతాల గరిష్ట పరిమితికిగానీ, కౌలు కాలపరిమితుంచడానికిగానీ రాజ్యాంగం సవరించ అవసరం లేదనీ, రైతుల ప్రయోజనాలు రక్షించడానికి ప్రస్తుతంవున్న నిబంధనలు చాలునని మంత్రి అన్నారు.

కమ్యూనిస్టు బూచిని లేపదిస్తున్న

శ్రీజస్. కె. పాటిల్

ప్రధాని వర్గీయుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 4

గుత్తపెట్టుబడిదారుల వల్ల తనకు గల మక్కువను, నాను భూతిని దాచుకోడానికి శ్రీ ఎస్. కె. పాటిల్ కమ్యూనిస్టు బూచినిలేవదీస్తున్నారని ప్రధాని వర్గానికి చెందిన 4 గురు పార్లమెంటు సభ్యులు నిన్న శ్రీ ఎస్. కె. పాటిల్‌ను విమర్శించారు.

శ్రీమతి గాంధి కమ్యూనిస్టులకు తోడ్పడుతున్నారని, మాస్కో ఆదేశాలతో పని చేస్తున్నారని శ్రీ పాటిల్ నిన్న ప్రధానిని విమర్శించారు.

సంయుక్త ప్రకటన పై సంతకం చేసిన వారిలో శ్రీయుతులు రణధీర్‌సింగ్, శశిభూషణ్, పన్నాలాల్‌బిసాల్, శ్రీమతి మిథి మాల్ వున్నారు.

గుత్తపెట్టుబడి దారులపై తనకు గల సానుభూతిని దాచుకునేందుకు శ్రీ పాటిల్ కమ్యూనిస్టు బూచిని లేవదీస్తున్నారని, వీరిపై దళిత వర్గాలపై అయనకు గల ప్రేమ ఎటువంటిదో అందరకు తెలుసునని సోషలిజం విషయ అంటే ఈయనకు ఎనలేని ఉత్సాహం వస్తుందని పేర్కొన్నారు.

దాదాపు వ్యవహారాల్లో సోవియట్ యూనియన్ తోడ్పాటు కల్పించుకుంటూండన్న శ్రీ యస్. కె పాటిల్ చేసిన వాఖ్యను ప్రధాని వర్గానికి చెందిన యువ కాంగ్రెసు తీవ్రంగా ఖండించింది.

పోలీసు యస్. ఐ. బర్తరఫ్

హైదరాబాద్, డిసెంబర్ 4

అవినీతికి పాల్పడ్డాడన్న ఆరోపణపై వరంగల్ జిల్లా ఏటూరు నాగారం పోలీసు స్టేషన్‌కి చెందిన ఒక సబ్ ఇన్స్పెక్టర్‌ను బర్తరఫ్ చేస్తూ ప్రభుత్వం ఈ నెల 28 వ తేదీన ఒక ఉత్తర్వు జారీ చేసింది

రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ తేనుగా దర్యాప్తు జరుపుతోంది.

తాండూరులో కందిచేలకు తెగులు

హైదరాబాద్, డిసెంబరు 4

హైదరాబాదు జిల్లాలోని తాండూరు తాలూకాలో కంది చేలకు "పాడ్ బోరర్" అనే తెగులు సోకింది.

ఈ ప్రాంతంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాసాని వెంకటరత్నం, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీరెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టరు డాక్టరు టి. వి రెడ్డి పర్యటించారు.

తెగులును నిర్మూలించేందుకు సస్య సంరక్షకశాఖ సిబ్బంది నిర్విరామంగా పని చేస్తున్నది.

ఈ ప్రాంతాన్ని "తెగులు తగిలిన ప్రాంతం"గా ప్రకటించాలన్న విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని తెలిసింది.

పార్లమెంటులో నేడు

20 లక్షల ఎకరాల మిగులుభూమి

న్యూఢిల్లీ, డిసెంబరు 4

భూ కమతాలపై గరిష్ట పరిమితి విధించిన తరువాత 20 లక్షలకుపైగా మిగులుభూమి వున్నట్లు ప్రకటించబడిందని నేడు లోక్‌సభలో ఆహార శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే రాతపూర్వక సమాధాన మిచ్చారు.

ఈ మిగులు భూమిని భూమిలేని పేదలకు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతుల వారికి పంచామని మంత్రి వివరించారు.

ముగురు మైసూరు సభ్యుల వాకౌట్

నిర్బంధపు (సవరణ) బిల్లుపై సాధారణ చర్చ ముగిసిన అనంతరం వీరు వాకౌట్ జరిగింది. వీరు. శ్రీయుతులు ఎస్. ఎం. కృష్ణ, కె. లక్ష్మన్న (పి. ఎస్. పి. సభ్యులు), కె. హెచ్. పటేల్ (ఎస్. ఎస్. పి.)

స్పీకర్ అభ్యంతరం

ఎక్కువమందికి వారేవేదో ఒకవిషయాన్ని ప్రస్తావించడం వల్ల సభలో గందరగోళం జరుగుతున్నదని నేడు స్పీకర్ శ్రీ దిల్లాన్ అభ్యంతరం చెప్పారు

కాంగ్రెస్ సభ్యులు శ్రీ పన్నాలాల్ బారుపాల్ కోసంతో అరవిరుపుకు స్పీకర్ తీవ్ర అభ్యంతరం చెప్పారు.

ఒక విషయాన్ని ప్రస్తావించేందుకు ప్రయత్నం చేస్తున్నానని తనకు అవకాశం యివ్వకుండా లేకపోతే శ్రీ పన్నాలాల్ ఆగ్రహాన్ని వెలిబుచ్చారు.

కొంతసేపు మాట్లాడిన తరువాత శ్రీ పన్నాలాల్ కార్యదర్శి టేబుల్ వద్దకు వెళ్ళి దానిపై ఒక కాగితం వుంచారు.

సభ మార్కెట్ స్థలంగా మారిపోయిందని శ్రీ హేమ్ బారువా (సి ఎస్. పి.) అన్నారు.

క్రైమ్ చిత్రాలపై కాఠిన్యం

క్రైమ్‌చిత్రాల వల్ల కాఠిన్యం వహిస్తామని చిత్ర నిర్మాతలకు సెన్సార్ బోర్డు తెలియచేసిందని సమాచార శాఖ మంత్రి శ్రీ బి. కె. గుప్తూర్ నేడు లోక్‌సభలో చెప్పారు.

కార్మిక సంఘాల గుర్తింపు

సభ్యత్వాన్ని పరిశీలించి అర్హతగల కార్మిక సంఘాలకు గుర్తింపు యివ్వాలని భారత కార్మిక మహాసభ అధ్యక్షుడు నేడు లోక్‌సభలో కార్మికశాఖ మంత్రి శ్రీ భగవన్‌దూ అకాడ్ శ్రీ ఎస్.ఎం. బెనర్జికి సమాధానమిచ్చారు.

కార్డు దిగుమతి

కేంద్ర ప్రభుత్వం 1968 లో రు. 4.09 లక్షల విలువగల తొమ్మిది కార్డులను, 1969 లో రు. 1.74 విలువచేసే నాలుగు కార్డులను దిగుమతి చేసుకున్నదని నేడు రాజ్య సభలో డిప్యూటీ మంత్రి శ్రీ మతి నందినీసతపతి చెప్పారు.

అస్తి హక్కు తొలగింపుకు 30 మంది ప్రముఖుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 3

రాజ్యాంగంనుండి ప్రాథమిక హక్కుగా ఆస్తి హక్కును తొలగించాలని 30 మందికి పైగా పార్లమెంటు సభ్యులు, అర్థికవేత్తలు, అడ్వకేట్లు నేడు డిమాండ్ చేశారు.

తమ డిమాండ్ పై ప్రజలను చైతన్యవంతులను చేయాలని వారు నిర్ణయించుకున్నారు. యింకుకూడా. డిసెంబరు 6 వ తేదీన పైన్నారు ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుగా తొలగించాలనే సమస్యపై గోష్ఠిని నిర్వహించాలని వారు నిర్ణయించారు.

గోష్ఠిని నిర్వహించేవారిలో శ్రీయస్. నిజలింగప్ప, కె. కృష్ణమూర్తి, కె. వి రఘురామరెడ్డి, జైపాల్ రెడ్డి, కె ఆర్. గణేష్, ఎ. కె గోపాలన్ తదితరులు గోష్ఠిలో పాల్గొంటారు.

మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో ప్రకటన

కలకత్తా, డిసెంబరు 3

కేరళ శాసన సభను తక్షణం సమావేశపరచాలని మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో నేడు కోరింది.

కేరళలో పికెటింగ్ జరిపిన వారిని అభినందించింది.

అధికారం నుండి మధ్యేమార్గం వైదొలగి ప్రజాతీర్పు తీసుకోవలసిందని కేరళ ప్రభుత్వాన్ని మార్క్సిస్టుపార్టీ నాయకుడు ఎ. నంబూద్రిపాద్ నేడు తిరువనంతపురంలో కోరారు.

కాంగ్రెసుతో పొత్తుకు మార్క్సిస్టుల తహతహ

బంగ్లా కాంగ్రెసు నాయకుని విమర్శ

కలకత్తా, డిసెంబరు 3

ఇందిరాగాంధీ వర్గం కాంగ్రెసువారితో చేతులు కలిపేందుకు మార్క్సిస్టుపార్టీ ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తున్నదని పశ్చిమ బెంగాల్ పరిశ్రమలశాఖామంత్రి శ్రీ సుబోధ్ బనర్జీ నేడిక్కడ అన్నారు.

బంగ్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ దారా మార్క్సిస్టుపార్టీ ఆలోచనలను ప్రోత్సహిస్తూ ఇందిరాగాంధీ వర్గంతో కలిసేందుకు బంగ్లాకాంగ్రెసు ఎప్పుడూ ఆత్రుత చూపలేదని అన్నారు. దుర్నాహిత్య సంఘటనలను తాను ఎప్పుడు పేర్కొనలేదనటం వాస్తవంకాదని వక్తకా విలేకరులతో మాట్లాడుతూ అయన అన్నారు. తన ఆరోపణలకు సాక్ష్యం ఏమీలేదని ఉపముఖ్య మంత్రి శ్రీ జ్యోతిబసు చేసిన ప్రకటనను అయన ప్రస్తావించారు.

సంఘ వ్యతిరేకులైన వ్యక్తులు నెవరినీ విడుదల చేయవలసిందిగా హోంమంత్రిని తాను ఎప్పుడూ కోరలేదని శ్రీ దారా పేర్కొన్నారు. శ్రీ బసు తన ఆరోపణలను జరుపుచేసేందుకు సాక్ష్యాన్ని బయట పెట్టవలసిందిగా శ్రీ దారా సవాల్ చేశారు.

పార్టీలమధ్య ఘర్షణలు పర్వ పోరాటాలు కావు

రాష్ట్రంలోని పార్టీల మధ్య జరుగుతున్న ఘర్షణలు, మార్క్సిస్టుపార్టీ చెప్పినట్లుగా వర్గ పోరాటంకాదని సోషలిస్టు యూనిటీ సెంటర్ నాయకుడు శ్రీ సుబోధ్ బెనర్జి అన్నారు.

ఎక్కడ బెంగాల్ లోజరుగుతున్న దానికి ఏ వ్యక్తీ, ప్రజాతంత్రవాది సంతోషం వ్యక్తం చేయరని వక్తకా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ బెనర్జీ అన్నారు.

రాష్ట్రంలో శాంతి, భద్రతల క్షీణించాయనే బంగ్లా కాంగ్రెసు ఆరోపణను, అసలు రాష్ట్రంలో ఏమీ జరగలేదనే వాదనను తమ పార్టీ అంగీకరించదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నాయకత్వాన జరుగుతున్న నిరాహారదీక్షలను వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనల విషయం ప్రస్తావిస్తూ ప్రదర్శకులు చేసిన నినాదాలనుబట్టి వారు మార్క్సిస్టుపార్టీ అనుయాయులేనని చెప్పవచ్చునని అన్నారు

పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

సెంట్రల్ కలకత్తాలోని కొన్ని పాఠశాలపై ఉక్కు విసిరారట. లాఠీలను ధరించి దాడిచేసిన 2000 మంది కార్మికులను చెదరగొట్టేందుకు పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించారు.

ఈ సమ్మెలో కొంతమంది ప్రజలు గాయపడ్డారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు ఎరిపితి అదుపులోకి వచ్చినప్పటికీ, ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి యింకా నెలకొని వున్నది.

రేపు కార్మికుల వేతన బోర్డు సిఫార్సులపై త్వరలో నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 4

రేపు కార్మికుల వేతనబోర్డు సిఫార్సులపై సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఎటిపెట్టనుందని కేంద్ర కార్మిక స్టేట్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ నేడు లోక్‌సభలో శ్రీ వి. నరసింహారావుకు తెలియజేశారు.

యు.పి. యస్.యస్.పి. లో చీలిక తప్పదా?

లక్నో, డిసెంబరు 4

సి. బి. గుప్తాను బలపరచే విషయంపై ఉత్తర ప్రదేశ్ యస్. యస్. పి. శాసనసభ పార్టీలో చీలిక అనివార్యమని చెబుతున్నారు. రాష్ట్ర శాసనసభలో ఈ పార్టీ సభ్యులు 30 మంది సభ్యులున్నారు.

గుప్తా మద్దతు వర్గాన్ని బలపరచాలని 15 మంది, బలపరచరాదని 15 మంది శాసన సభ్యులు ఎట్టుబడిపట్టినట్లు తెలుస్తున్నది.

గుప్తా మంత్రి వర్గాన్ని బలపరచాలన్న వర్గానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజ్ నారాయణ్ నాయకత్వం వహిస్తున్నారు. శ్రీ రాజ్‌నారాయణ్ గతవారం చివరలో న్యూఢిల్లీలోయువార్టేశాయ్‌నికలుసుకొనినప్పుడు మంత్రి వర్గాన్ని మెజారిటీ యస్ యస్ పి. సభ్యులు బలపరచగలరని హామీ యిచ్చారని తెలుస్తున్నది.

పీ ఉద్యమం తర్వాత త్రికుత సుచేత కృపలానీ గూడా హాజరయ్యారు.

అయితే 15 మంది శాసన సభ్యులు చేయబోయే గుప్తా మంత్రివర్గాన్ని బలపరచ గూడదన్న దృఢసంకల్పంతో వున్నారు. యస్.యస్.పి శాసనసభ పార్టీలో యింత వరకూ కూర్చుంటూ వస్తున్న రామ్‌సేవక్ వర్మ నాయకత్వంవున్న 10 మంది ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ కమలాపతి త్రిపాఠీకి బలపరుస్తున్నారు.

డిసెంబరు ఆరున జరిగే యస్.యస్.పి కాతీయ కార్యవర్గం గుప్తా మంత్రివర్గాన్ని బలపరచే విషయమై ఒక నిర్ణయం చేసిన ఉత్తరప్రదేశ్ యస్. యస్. పి లో చీలిక అనివార్యం అని తెలుస్తున్నది.

దక్షిణ అమెరికాలో

విమానంకూలి 62 మంది మరణం

వెనిజులా, డిసెంబరు 4

ఎయిర్ ఫ్రాన్సుకు చెందిన ఒక విమానం నిన్న వెనిజులా వద్ద సముద్రంలో కూలిపోయి, పేలిపోవడంతో అందులో ప్రయాణం చేస్తున్న 62 మంది దుర్మరణం పాలయ్యారు.

ఎయిర్ ఫ్రాన్సుకు చెందిన ఈ విమానం వెనిజులా వద్దనున్న మైక్వెట్టా అంతర్జాతీయ విమానాశ్రయంనుంచి బయలుదేరిన కొద్ది సేపటికే సముద్రంలో కూలిపోయి పేలిపోయింది.

ఈ విమానం పారిస్, లిస్బన్‌లకు వెళ్ళవలసివుంది. ఇందులో 61 మంది ప్రయాణీకులు, 11 మంది సిబ్బంది వున్నారు

గత రాత్రి వెనిజులానుంచి ఈ విమానం పైకి దూరం వెళ్ళగానే ఈ దుర్ఘటన జరిగింది. సముద్రంలో కూలిన కొంత సేపటికి విమానంలోనుంచి నీరు, పదుపు మంటలువచ్చి పెద్దశబ్దంచేస్తూ పేలిపోయింది.

ఈరోజు గాలింపు తర్వాత ప్రారంభమయ్యాయి. ఇంతవరకూ 8 మృతదేహాలు కనుగొనబడ్డాయి. విమానానికి చెందిన విడి భాగాలు సముద్రంలో తేలుతున్నాయి. బహుశా ఎవరూ ప్రాణాలతో వుండి వుండరని భావించబడుతోంది.

పారిస్‌లో ప్రయాణీకుల కొరకు ప్రకటించబడుతుందని ఎయిర్ ఫ్రాన్సుకి చెందిన ఒక అధికారి తెలియజేశారు.

బోస్టన్‌నుంచీ వచ్చిన ఒక విమానం 8 మంది ప్రయాణికులు, ఇద్దరు స్పెయిన్ దేశస్థులు, విమానంలో ప్రయాణం చేసిన వారిలో వున్నారని వెనిజులా చెందిన ఒక అధికారి తెలియజేశారు

ఈ విమానం చిలీలోని సాంటియాగోనుంచి పారిస్ బయలు దేరింది. దారిలో వెనిజులాకు చెందిన మైక్వెట్టా విమానాశ్రయంలో దిగింది అక్కడి నుంచి బయలుదేరిన కొంత సేపటికే సముద్రంలో కూలిపోయింది సముద్రంపై ఎగురుతుండగా ఆ విమానానికి చెందిన ఒక ఇంజను సముద్రంలో మునిగిపోయిందని తరువాత విమానం మొదట ఎడిరోయిందని, ఈ ప్రమాదాన్ని కళ్ళారా చూసిన ఒక వ్యక్తి చెప్పారు.

గుప్తా ప్రభుత్వం రద్దుకు ఆందోళన

ఐదు కాంగ్రెసేతర పార్టీల పిలుపు

లక్నో, డిసెంబరు 4

అక్టోబర్ 14 వ తేదీన సి. బి. గుప్తా మంత్రి ప్రభుత్వ రద్దుకు పిలుపునివ్వాలని పాటుపడుతున్నట్లు కీ రాజకీయ పార్టీలు ప్రకటించాయి సంయుక్తంగా నేడు విలేకరులకు

భారతీయ క్రాంతిదళ్, కాంగ్రెసు, కిసాన్ మజ్దూర్ పార్టీ, పి. యస్. పి. కమ్యూనిస్టు పార్టీలు సంయుక్తంగా ఈ విజ్ఞప్తిచేశాయి శ్రీ కె. డి అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ పొరపాటే రాష్ట్ర పరిపాలన సంక్షోభం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

వెంటనే శాసనసభను ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్‌ను కోరుతూ ఆంతరంగ ముందు వారు ఒక తీర్మానం చేశారు.

మైనారిటీ ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న గుప్తా అధికారాన్ని దుర్వినియోగపరిచేందుకు గవర్నర్ అవకాశమివ్వరాదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు రాయితీ టిక్కెట్లు బెంపు

శ్రీ రామబ్రహ్మం ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 4

ఆంధ్రప్రదేశ్ సాంఘిక, సంక్షేమశాఖ రాయితీ టికెట్లు అమ్ముకొని ఉపాధ్యాయులపై విద్యార్థులు, పంచాయతీబోర్డు శాఖల అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అందువల్ల ఉపాధ్యాయులు భయాందోళనలు వ్యాపించాయని రాష్ట్ర టీచర్స్ యూనియన్ నాయకులు శ్రీ రామబ్రహ్మం ఈరోజు ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు యివ్వబడిన టికెట్లను మొత్తం డబ్బు చెల్లించాలనీ, అమ్ముకుంటా మిగిలి ఉన్న టికెట్లు తిరిగి యివ్వవలసిన అధికారులు ఆదేశిస్తున్నారని తమ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

అమ్ముకుండా మిగిలిన టికెట్లను తిరిగి తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు వాగ్దానంలో చెప్పారని, అందువల్ల సాధ్యమైనన్ని టికెట్లు అమ్మి మిగిలిన టికెట్లను "రా" తీసేలాగా అధికారులకు పంపాలని, టీచర్లకు, ప్రభోపాధ్యాయులకు ఆయన సూచించారు.

ఇంజనీరింగ్ పరిశ్రమ కార్మికుల వేతనాల బోర్డు సిఫార్సులు

రాష్ట్ర కార్మికమంత్రి హామీ

హైదరాబాద్, డిసెంబరు 4

ఇంజనీరింగ్ పరిశ్రమలోని కార్మికులకు రెండవ వేతనాలబోర్డు సిఫార్సులను అమలు పరచాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర కార్మికశాఖమంత్రి శ్రీ జి. సంజీవ రెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

బోర్డు సిఫారసుల ప్రకారం వేతనాలు అందించాలని శ్రీ రెడ్డి కార్మికులకు హామీ యిచ్చారు. కార్మికుల న్యాయమైన కోర్కెలన్నింటిని ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని. కార్మికసంఘాలను అమలు పరచవలసివున్న అవసరతలను తొలగించేందుకు అవసరమయిన చర్యలను తీసుకుంటుందని అన్నారు. ఇంజనీరింగ్ పరిశ్రమలోని కార్మికుల కనీస వేతనం రు. 145 నిర్ణయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కార్మిక మంత్రి తెలియజేశారు.

మహబూబ్‌నగర్ వద్ద ఐ. యస్. టి యూనిటీ కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ న్యాయమైన కోర్కెలసాధనకు సమ్మెచేసేందుకు కార్మికవర్గం ఎలాగం కార్మికులకు అధికారం వున్నదని అన్నారు. కార్మికుల కోర్కెలు న్యాయమైనవైతే ప్రభుత్వం సమ్మెలోకి రాకుండా చేసుకోవాలని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

కార్మికుల మధ్య ఐక్యతను ఎటిపెట్టవలసిందిగా అయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలపై యజమానులను వైతన్యవంతులను చేయవలసిందిగా నాయకులను అయన కోరారు.

తూర్పుపాక్‌లో ఉత్తర బెంగాల్ ఏర్పాటుకు తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 4

తూర్పు పాక్‌లో ఉత్తర బెంగాల్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే సూచనను తూర్పు పాకిస్తాన్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలు తిరస్కరించాయి.

ఉత్తర బెంగాల్ రాష్ట్రం ఏర్పాటుచేయాలనే డిమాండ్‌ను కావలసినంత దృష్టికుపుచ్చుకుందని అందువల్ల ఈ సమస్యను ఎత్తిచూపుచేయడం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేయాలని రాజకీయవాదులు విడమరిచి మార్షల్ అప్పర్‌ఖాన్ తమ అభిప్రాయాన్ని తెలిపారు.

తూర్పు పాక్ ప్రజలు ఇటీవల పాలించిన ప్రజాస్వామిక ఉద్యమాన్ని విస్మరించడం గానించేందుకు విడివిడి సూచనలు చేస్తూనే చేస్తారని అధ్యక్షుడు నాయకులు ముజిబుర్ రహమాన్ వర్ణించారు.

పుదుచ్చేరి కాంగ్రెసుకు తాత్కాలిక కమిటీ

మద్రాసు, డిసెంబరు 4

మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. వెంకటసుబ్బారెడ్డి మాజీ అధ్యక్షతన 21 మందితో పుదుచ్చేరికి తాత్కాలిక కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేస్తూ కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం ఈరోజు ఆదేశాలు జారీచేశారు

ఇంతకుముందు వున్న ముగ్గురు సభ్యుల అడ్‌హాక్ కమిటీ దీనిలో రద్దవుతుంది. అన్ని పరిషత్ ఎన్నికలు జరిగేవరకు నూతన కమిటీ అధికారంలో వుంటుంది.

ప్రభుత్వ రంగాల బాధ్యతలు

డాక్టర్ సారాభాయ్ ప్రసంగం

హైదరాబాదు, డిసెంబరు 4

కార్మిక, సాంఘిక సంక్షేమాలకు కొండి ప్రభుత్వ రంగాలు యింకా అత్యధికలాభాలు సంపాదించాలని అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ విక్రమ్ సారాభాయ్ నేడు యిక్కడ తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

అడ్మిని స్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి సంస్థాపక 12వ వార్షికోత్సవం సందర్భంగా డాక్టరు సారాభాయ్ ప్రసంగం చేశారు.

దాని ప్రయోజనాలను కాపాడే విధిత్తం దిశాంతమ్ పరిశోధన నాణ్యమైన వస్తువులను ఉత్పత్తిచేసి న్యాయమైన ధరలకు సప్లై చేసేందుకు ప్రభుత్వ రంగాలు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ పోరాడాలని అయన అన్నారు.

సభను అడ్మినిస్ట్రేటివ్ కాలేజి బోర్డు అధ్యక్షులు గవర్నర్ చైర్మన్ డాక్టరు సి. డి దేశముఖ్ అధ్యక్షత వహించారు.

"రామచంద్రారెడ్డిని గెలిపించండి"

శ్రీ రాఘవాచారి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 4

తెలంగాణా ఎమ్మెల్యేల నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసన మండలికి ఈ నెల 14 న జరిగే ఎన్నికల్లో శ్రీ కె. రామచంద్రారెడ్డిని గెలిపించవలసిందిగా ఓటర్లకు శాసన మండలి సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచారి విజ్ఞప్తి చేశారు.

శ్రీ రామచంద్రారెడ్డి రాష్ట్ర లీడర్ షిప్ యిచ్చి అధ్యక్షుడు అని తెలంగాణా ఓటర్లంతా ఆయనను బలపరుస్తారని శ్రీ చారి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సుబ్రహ్మణ్యం

[1 పేజీ తరువాయి]

లాభిస్తాయి చేశారు.

పోషకాహారాన్ని త్వరగా సాధించడంద్వారా పేదలలో హింసాత్మక విప్లవం రాకుండా నివారించడం సాధ్యం కాగలదని కోయంబత్తూరులో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

గత 22 సంవత్సరాలుగా దేశం సర్వతోముఖ వృద్ధి సాధించినా పేదల పరిస్థితి మెరుగుపడలేదు. అసమానతలు తొలగిపోలేదని చెప్పారు.

పోషకాహారాన్ని సాధించడం అవసరం అయితే ప్రకృతాపమిక దీనిని వంద రెట్లు పెంచి వాటిలభ్యమవుతుందని హామీ యిచ్చారు సాధ్యమయినంత త్వరలో ప్రజాస్వామిక పోషకాహార సాధనకు ఇండియా రాష్ట్రాలు సహకరిస్తాయని కాంగ్రెస్ నాయకత్వం నమ్మకం వుందని వివరించారు

ఈ కార్యక్రమం నిర్వహణలో దాని సామర్థ్యతపుని పార్టీ సహకారాన్ని కాంగ్రెసు తీసుకుంటుందని కమ్యూనిస్టులతో సహా ఏ ప్రతిపక్ష పార్టీ నుంచి సహకారం వచ్చినా స్వీకరించడానికి కాంగ్రెస్ సిద్ధంగా వుందని అన్నారు.

అనంతపై కాపురాజు వర్గం చేస్తున్న విమర్శలను ప్రస్తావించి అధికారంమీద తనకు వ్యామోహం లేదని. గత ఎన్నికలలో ఓడిపోయిన తర్వాత అమెరికా రాయబారిగానో బ్రాస అటాపనంస్థ అధ్యక్ష పదవి తనకి యివ్వజూపినా అంగీకరించలేదని తెలిపారు

సిండికేట్ కాంగ్రెసుకు గోవిందనారాయణ్ సింగ్ సలాం

పాట్నా, డిసెంబర్ 4

సిండికేటు కాంగ్రెసుపార్టీలో తాను చేరుతున్నట్లు వచ్చిన వార్తను మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్ ఖండించారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని రద్దు చేస్తూ శ్రీనిజలింగప్పఏర్పాటుచేసిన అడ్‌హాక్ కమిటీ సభ్యులిద్దరిలో తనపేరుకూడావున్నట్లు వార్తాపత్రికలలో చూశానని శ్రీ నారాయణ్ సింగ్ అన్నారు. శ్రీ నిజలింగప్పతనతోఎప్పుడు సంప్రతించలేదని. అసలు తన పేరు ఎలా చేర్చబడిందో అర్థం కావటంలేదని ఆయన అన్నారు.

సిండికేటు కాంగ్రెసులో నేను చేరలేదు, కనీసం చేరుతానని కూడ తెలియచేయలేదు అని ఆయన పేర్కొన్నారు.

1967లో కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేసిన శ్రీ సింగ్ సంయుక్త వినాయక్‌దళ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తరువాత అయన యీ సంవత్సరం తిరిగి కాంగ్రెసులో చేరారు.

తిరుపతిలో లంచం పుచ్చుకుంటున్న అధికారి పట్టివేత

హైదరాబాద్, డిసెంబరు 4

తిరుపతికి చెందిన ఐదుగురు, కొంతలాభ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. రామయ్య లంచం పుచ్చుకొంటుండగా పట్టుబడ్డారు.

ఒక వ్యాపారినుండి రు. 150 లంచం పుచ్చుకుంటూండగా శ్రీ వి. రామయ్యను కడపకు చెందిన అవినీతి నిరోధకశాఖ వారు అరెస్టు చేశారు.

జవాన్‌ను గుర్తుంచుకోండి !

డిసెంబర్ 5

సాయుధదళాల పతాక దినోత్సవంనాడు, మాజీ సైనికులు వారి కుటుంబాల సంక్షేమంకొరకు ఉదారంగా విరాళాలివ్వండి

దక్షిణ మధ్య రైల్వే

ఖాతాదారులను సంతృప్తి పరచుటే

మా ప్రధాన ధ్యేయం

ఈ క్రింది స్టేషన్‌లకు మీరు బుక్‌చేసిన వస్తువులమీద రైలుకు పెండింగులో ఉన్నఎడల

మొబైల్ టైమ్స్ ఆఫీసుద్వారా

అక్కడి కక్కడే పరిష్కరించుకోండి

డిసెంబరు 1969

ఆఫీసు స్థలము	తేదీ	టైము
సికింద్రాబాద్	1969 డిసెంబరు 8, 9 10 తేదీలు	ఉదయం గం10.00 నుండి సాయంత్రంగం.1 వరకు మరియు సాయంత్రం గం.2 నుండి సాయంత్రం గం.6 వరకు
పూనా	1969 డిసెంబరు 16 17, 18 తేదీలు	
తెనాలి	1969 డిసెంబరు 22, 23 తేదీలు	
కొల్హాపూర్	1969 డిసెంబరు 28 29, 30 తేదీలు	

పైన తెలియపరచిన స్టేషన్‌లకు వస్తువులు బుక్‌చేసినవారు మాత్రమే కేసులను తీసుకరావాలి.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

pub. 306/69 సికింద్రాబాదు.

అధిక దిగుబడికి దఫాల

నాగాలాండ్‌లో సుస్థిర ప్రభుత్వం

లోక్‌సభలో రక్షణమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 3

ఇటీవల సంవత్సరాలలోకంటే యిప్పుడు నాగాలాండ్ ప్రభుత్వం సుస్థిరంగా వున్నదని నేడు లోక్‌సభలో రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తెలియచేశారు.

నాగ విద్రోహులను ఎదుర్కొనేందుకు నాగాలాండ్ ముఖ్యమంత్రి కొన్ని సూచనలను చేశారని శ్రీ యస్. యం తోషి ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశారు. మారుమూల ప్రాంతాలలో ప్రభుత్వ అధికారాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా ముఖ్యమంత్రి హోకిషేమా సూచనలు చేశారు. కొంతమంది పోలీసులను ముఖ్యమంత్రి అధికారంక్రిందవుంచేందుకు కేంద్రం అంగీకరించిందనికూడా శ్రీస్వరణ్‌సింగ్ తెలియచేశారు. రాష్ట్ర అధికారాన్ని బలపర్చేందుకు అవసరమయితే కేంద్ర భద్రతాదళాలను కూడా మోహరించడం జరుగుతుందని ప్రభుత్వం తెలియచేసింది అని శ్రీ సింగ్ అన్నారు.

మరో సమస్యని ప్రశ్నకు సమాధానమిస్తూ అజ్ఞాత నాగాల జనరల్‌ను నట్టుకుని, విచారణ జరిపిన తరువాత ప్రభుత్వానికి చాలా విలువైన సమాచారం లభించిందని అన్నారు. భారత దేశానికి చైనా నుండి తిరిగి వచ్చిన వారి కార్యక్రమాలు పూర్తి సమాచారం తెలియదని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

విజయవాడలో రిక్షా డ్రైవర్లపై విచక్షణారహిత కేసులు

అధికారులవద్దకు 600 మందితో రిక్షా వర్కర్స్ యూనియన్, కమ్యూనిస్టుపార్టీ నాయకుల రాయబారం

విజయవాడ, డిసెంబరు 4

విజయవాడ పట్టణంలో ఈ నెల 1వ తేదీనుండి, రిక్షా డ్రైవర్లకు లైసెన్సులు లేవంటూ పట్టణంలోని అన్ని పోలీసు స్టేషన్ల వారు తీవ్రంగా దాడులు చేస్తున్నారు. రిక్షా డ్రైవర్లను పట్టుకొని విచక్షణా రహితంగా కేసులు పెడుతున్నారు.

స్థానిక కోర్టులో రిక్షాడ్రైవర్లకు రు. 3లు నుండి రు. 10 లు వరకూ జరిమానాలు విధించటం, డబ్బు చెల్లించలేని డ్రైవర్లకు శిక్షలు వేయటం జరిగింది.

గత 4 సంవత్సరాల నుండి ప్రతి రిక్షా ఇండికి మూడు డ్రైవర్ లైసెన్సులు యివ్వాలని రిక్షావర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తూంది. దీనిపై రిక్షా వర్కర్లు ప్రదర్శనలు జరిపి, అధికారుల వద్దకు రాయబారాలు వెళ్ళి తమ కోర్కెలు తెలుపుతూ మెమోరాండాలు యిచ్చారు. గతం నుండి ఆందోళన సాగిస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టి రిక్షా డ్రైవర్లకు లైసెన్సులు లేవని నిత్యం కేసులు పెట్టున్నారు.

అధికార్ల వద్దకు రాయబారం

ఈ నెల 1 వ తేదీన డ్రైవరు లైసెన్సులు లేవని రిక్షా డ్రైవర్లను పట్టుకొన్న సందర్భంగా విజయవాడ సైకిల్‌రిక్షా యూనియన్ అధ్యక్షుడు శ్రీ బెల్లంపల్లి శ్రీరాములు, పట్టణ కమ్యూనిస్టుసమితి నాయకులు శ్రీ వెల్లంకి సుబ్బారావు, శ్రీ కొల్లి నాగేశ్వరరావుల నాయకత్వాన 600 మంది రిక్షాడ్రైవర్లు స్థానిక డి. సై. ఎస్. పి., ఎస్. ఏ. లను కలుసుకొని పోలీసు దాడుల గురించి చర్చించారు.

ఈనెల 7 వ తేదీన యూనియన్ డిమాండ్‌ను గురించి చర్చించేందుకు అధికారులు అంగీకరించారు.

ఈ సమస్యలను గురించి చర్చించి ఒక అభిప్రాయానికి వచ్చేవరకూ రిక్షా డ్రైవర్లపై కేసులు పెట్టబోమని పై అధికార్లు హామీ యిచ్చారు.

జనసంఘ్ అధ్యక్షులుగా వాజ్‌పాయ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

డాక్టర్ భాయిమహావీర్ తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవటంతో భారతీయ జనసంఘ్ అధ్యక్షుడుగా శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ తిరిగి ఎన్నికయ్యారు.

పాట్నాలో జరిగే పార్టీ ప్లీనరీ సమావేశానికి శ్రీ వాజ్‌పాయ్ అధ్యక్షత వహిస్తారు.

చిత్తూరు జిల్లాలో పండ్ల నిల్వ పరిశ్రమ

హైదరాబాదు, డిసెంబరు 4

రు. 12 లక్షల పెట్టుబడితో త్వరలో చిత్తూరు జిల్లాలో పండ్లను పద్ధతులలో నిల్వ చేసే పరిశ్రమ స్థాపించ బడుతుంది.

ఈ విషయాన్ని పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ టి. ఎల్. శంకర్ ఇటీవల చిత్తూరులో పర్యటించి నప్పుడు తెలియ చేశారు. పరిశ్రమల విభాగానికి చెందిన రాయలసీమ వ్రణాళిక అభివృద్ధి మండలి సలహా కమిటీలో శ్రీ శంకర్ చిత్తూరుజిల్లాలో పర్యటించారు.

పరిశ్రమ నిర్వాహకులు కొత్త పరిశ్రమను స్థాపించే విషయంలో సహాయపడటానికి వీలుగా జిల్లాలో ఒక ప్రత్యేక అధికారిని నియమించటం జరిగిందని జిల్లా కలెక్టరు శ్రీ వి. వి. రామారావు విన్న చిత్తూరులో తెలియజేశారు.

మొగల్రాజపురం క్వారీ గోతిలోపడి బాలుని మృతి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 4

విజయవాడలోని మొగల్రాజపురం సమీపంలో నీడువిండిన క్వారీ గోతిలోపడి షేక్ మస్తాన్ అనే 5 సంవత్సరాల బాలుడు నిన్న మరణించారు.

ఆ బాలుడి దేహాన్ని నేడు పంతో పట్టి బయటకు తీశారు. ఈ బాలుడి తండ్రి షేక్ మహ్మద్ ఖాసిం మోటారు డ్రైవరుగా పనిచేస్తున్నారు. మొగల్రాజపురంలో నివసిస్తున్నారు.

కొండప్రక్కగా దాదాపు ఒకటిన్నర పర్లాంగుల పొడుగున ఈ గుంటలు నాలుగున్నాయి. ఇందులో కొన్ని చేపలు కాలంలో కూడా నీరు నిండి ఉంటాయి.

గతంలో 12 ఏళ్ళ బాలుడు ఇక్కడే ఒక గుంటలోపడి మరణించడం జరిగింది. ఈ ప్రాంతంలో పబ్లిక్ లెట్రిన్లు ఎక్కడా లేనందున వేలాది పేదప్రజలకు ఈగుంటలను దాటటంతప్ప మార్గాంతరం లేదు. ఇందులో ఒకటి 50 అడుగుల లోతు కూడా ఉన్నదని చెబుతున్నారు. ఇంతకు పూర్వం మున్సిపాలిటీ చెత్తనిండి ఈగుంటల్ని పూడ్చటానికి కొంత ప్రయత్నం జరిగింది, అయితే యోచనలో తిరిగి ఈప్రయత్నం మానుకున్నారు. ఈ గుంటలు చాలా ప్రమాదకరంగా ప్రాణాలని కరిగించేవిగా వున్నాయి.



నేడే ప్రారంభం-మధ్యాహ్నం 3 గంటలకు-శ్రీదేవి-కొలమంత్రి-కుమారి

6-12-69 నుండి మ్యాట్నీతో ఏలూరు - కేసరి



ఈ పత్రిక తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూరి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆఫ్‌సెట్ ప్రింటర్స్, విజయవాడ-1.